# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

15 ANNIVERSARY

హైదరాబాద్
23-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:15
సంచిక: 21

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




## సివిల్స్ టాపర్ శక్తి

**శక్తి దూబే (1), హర్షిత (2) , అర్చిత్ (3)**

టాప్-5లో ముగ్గురు అమ్మాయిలే

హర్షితా గోయల్‌కు రెండో ర్యాంక్, షా మార్గీకి నాలుగో ర్యాంక్

టాప్-25లో ఇద్దరు మనోళ్లే

తెలుగు రాష్ట్రాల్లో టాపర్‌గా సాయిశివాని.. 11వ ర్యాంకు


బన్న వెంకటేశ్‌కు 15వ ర్యాంకు

సివిల్స్%-%2024 ఫలితాల విడుదల

హైదరాబాద్: యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) నిర్వహించిన సివిల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్-2024 ఫలితాల్లో అమ్మాయిలు అద్భుత ప్రతిభ కనబర్చారు. ఆలిండియా ఫస్ట్ ర్యాంకుతోపాటు తొలి ఐదు ర్యాంకుల్లో ఏకంగా మూడు ర్యాంకులు కైవసం చేసుకున్నారు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన శక్తి దూబే ఫస్ట్ ర్యాంకు సాధించగా హర్షితా గోయ ల్ రెండో ర్యాంకు, షా మార్గీ చిరాగ్ నాలుగో ర్యాంకు సాధించారు. అబ్బాయిల్లో డోంగ్రే అర్చిత్ పరాగ్ మూడో ర్యాంకు, ఆకాశ్ గార్గ్ ఐదో ర్యాంకు సాధించారు.

- మిగతా 2వ పేజీలో

# చుట్టుముట్టి కాల్చేశారు!



పర్యాటకురాలిని సురక్షిత ప్రాంతానికి తీసుకెళ్తున్న జవాను

భార్యాపిల్లల ముందే పొట్టన పెట్టుకున్నారు

పాల్గొన్నది ఐదుగురు ముష్కరులు!

దేశవ్యాప్తంగా పెల్లుబుకుతున్న ఆగ్రహావేశాలు

పోయి మోదీకి చెప్పుకొమ్మన్నారు

అందుకే నన్ను ప్రాణాలతో వదిలేస్తున్నామన్నారు

నా భర్తను కళ్లముందే దారుణంగా కాల్చేశారు

కర్నాటకకు చెందిన పల్లవి ఆవేదన

పహల్గాం: బైసారన్. పహల్గాంకు దాదాపు ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండే రిసార్ట్ పట్టణం. సుదూరాల దాకా పరుచుకున్న అందమైన మైదానాలు, పైన్ అడవులు, మంచు కొండలతో పర్యాటకులకు స్వర్గధామంగా అలరారుతుంటుంది. దశాబ్దాలుగా సినిమా షూటింగులకు, ట్రెక్కర్లకు ఇది ఫేవరెట్ స్పాట్. ఇక్కడికి చేరుకోవాలంటే కాలినడక లేదా గుర్రాలే శరణ్యం. వేసవి కావడంతో కొద్ది రోజులుగా పర్యాటకులు భారీగా తరలివస్తున్నారు. దాంతో ఉగ్రవాదులు అదను చూసి పంజా విసిరారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. భారీ ఆయుధాలతో సమీప అడవుల్లోంచి వచ్చిపడ్డారు. రకరకాల రైడ్‌లను, స్థానిక రుచులను ఆస్వాదిస్తూ, ఫొటోలు తీసుకుంటూ సరదాగా గడుపుతున్న పర్యాటకులపై

- మిగతా 2వ పేజీలో



## అంచనాలు పెంచి దోచేస్తున్నారు

విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు

పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్

మిగతా 3,9లో



## సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని హిరోషిమా చాటింది

- హిరోషిమా అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ఆ నగరం మాదిరే పోరాటానికి చిహ్నం తెలంగాణ అని వెల్లడి
- అక్కడి పీస్ మెమోరియల్ పార్క్ వద్ద నివాళి
- ముగిసిన సీఎం బృందం జపాన్ పర్యటన.. నేడు హైదరాబాద్‌కు రాక

హైదరాబాద్: 'ప్రజలు సమష్టిగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి చూపించిన నగరం హిరోషిమా. హిరోషిమా మాదిరిగానే ప్రజల ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం తెలంగాణ.

మిగతా 2లో

## కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు

మూడేళ్లలో మళ్లీ అధికారంలోకి వస్తాం

అప్పుడు తప్పు చేసిన వారిని వదిలిపెట్టం

లగచర్ల బాధితులకున్యాయం చేయాలి

లేదంటే మరోమారు సుప్రీంను ఆశ్రయిస్తాం

మీడియా సమావేశంలో కెటిఆర్ హెచ్చరిక





మిగతా 2లో

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం చంద్రబాబు

కేంద్రమంత్రి అమిత్ షాతో రాజ్యసభపై చర్చ?

కేంద్రమంత్రి పాటిల్‌తో బనకచర్లపై ప్రతిపాదనలు


న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్): ఢిల్లీ పర్యటనలో ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు బిజీబిజీగా గడిపారు. పలువురు కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్రానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించిన సీఎం చంద్రబాబు.. కేంద్ర హోంశాఖ మంత్రితో కీలక చర్చలు జరిపారు..

## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

భూభారతి చట్టం అమలు బాధ్యత కలెక్టర్లదే

ఇందిరమ్మ ఇళ్లను తక్షణం పూర్తి చేయించండి

కలెక్టర్లను ఆదేశించిన మంత్రి పొంగులేటి



మిగతా 2లో

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): ప్రభుత్వ ఆలోచనలు, ప్రాధాన్యతలకు అనుగుణంగా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.



## తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

మరోమారు సత్తా చాటిన అమ్మాయిలు

ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత

సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు

ఫలితాలు విడుదల చేసిన మంత్రి భట్టి

హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్): తెలంగాణ ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలు విడుదలయ్యాయి.

# తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

ఇంటర్ ఫస్టియర్, సెకండియర్‌లో అమ్మాయిలు సత్తా చాటారు. ఫస్టియర్ ఫలితాల్లో 65.96 శాతం ఉత్తీర్ణత నమోదైంది. బాలికలు 73.83 శాతం, బాలురు 57.83 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఫస్టియర్ పరీక్షలకు 4,88,430 మంది హాజరు కాగా 3,22,191 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 65.65 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, బాలికలు 74.21 శాతం, బాలురు 57.31 శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్ పరీక్షలకు 5,08,582 మంది హాజరు కాగా, 3,33,908 మంది ఉత్తీర్ణత సాధించారు.మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఫిలాలు విడదల చేశారు. గతం కన్నా ఉత్తీర్ణత శాతం పెరిగింది. ఈ సారి ఇంటర్ ఫలితాలలో బాలికలదే హవా కొనసాగింది. 9.5 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. గత నెల 5 నుంచి 25 వరకు ఇంటర్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. ఫిబ్రవరి 3వ తేదీ నుంచి 22 వరకు ప్రాక్టికల్స్ నిర్వహించారు. ఇంటర్ ఫలితాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. మొత్తం 9.97లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఇక రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు సంబంధించిన వివరాలను ఇంటర్‌బోర్డు వెల్లడించింది. ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 77.21 శాతంతో మొదటి స్థానంలో.. 48.43 శాతంతో మహబూబాబాద్ జిల్లా చివరి స్థానంలో నిలిచాయి. ద్వితీయ సంవత్సరంలో ములుగు జిల్లా 80.12 శాతంతో టాప్‌లో ఉండగా.. కామారెడ్డి జిల్లా 54.93శాతంతో చివరి స్థానంలో నిలిచింది. ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇంటర్ పాసైన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేసారు. భవిష్యత్‌లో కూడా విద్యార్థులంతా వారి ఉన్నత విద్య కోసం ఇంకా అడుగులు ముందుకు వేయాలని, వారి జీవితాల్లో అత్యుతన్నత స్థానాకలు ఎదగాలని మనస్ఫూర్తిగా



కోరుకుంటున్నటలు వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా జపాన్ పర్యటనలో ఉండి.. వారు నా ద్వారా ఈ సందేశాన్ని ఇవ్వాలని ప్రత్యేకంగా చెప్పారు. విద్యార్థులందరికీ సీఎం రేవంత్ తరపున అభినందనలు.. వారి భవిష్యత్ కోసం విద్యాశాఖ నిరంతరం పని చేస్తుందని సీఎం స్పష్టంగా తెలియజేయాలని కోరారు. విద్యార్థులందరికీ దగ్గరుండి బోధించిన అధ్యాపకులకు, పారదర్శకంగా ఫలితాలు ప్రకటించిన బోర్డుకు హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేస్తున్నాని తెలుపుతూ భట్టి తన ప్రసంగాన్ని ముగించారు. ఇంటర్ పరీక్షలను ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించామని బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. 19 కేంద్రాల్లో పేపర్ల వాల్యూయేషన్ చేపట్టామన్నారు. రీ వెరిఫికేషన్, రీ కౌంటింగ్‌కు వారం గడువు ఇస్తున్నట్లు- చెప్పారు. మే 22 నుంచి సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. రీ వెరిఫికేషన్‌కు రూ.600, రీ కౌంటింగ్‌కు రూ.100 ఫీజుగా నిర్ణయించినట్లు చెప్పారు. ఏప్రిల్ 23 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు పేపర్‌కు రూ. 100 చొప్పున, రీవెరిఫికేషన్‌కు పేపర్‌కు రూ. 600 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. ఇదిలావుంటే ఇంటర్ పరీక్షల ఫలితాల విడుదల కోసం ముగ్గురు మంత్రులు రావడం, వారు కలిసి విడుదల చేయడం చర్చనీయాంశంగా మారింది. సాధారణంగా విద్యాశాఖ మంత్రి ఇంటర్ ఫలితాలను విడుదల చేస్తారు. విద్యామంత్రి లేని కారణంగా డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క ఫలితాలు విడుదల చేస్తారని ముందే ప్రకటించారు. మంత్రి లేకుంటే ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి లేదా సంబంధింత ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఫలితాలను ప్రకటించడం ఆనవాయితీ. అయితే విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటనలో ఉన్నారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం, మరో ఇద్దరు మంత్రులు కలిసి ఫలితాలను విడుదల చేయడంపై సర్వత్రా విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఒక్క ఇంటర్ పరీక్ష ఫలితాల కోసం ఇంత హంగామా అవసరమా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. డిప్యూటీ- సీఎం ఫలితాలను విడుదల చేస్తారని ఇంటర్మీడియట్ బోర్డు ప్రకటించింది. అది కూడా సరిగ్గా మధ్యాహ్నం 12 గంటలకు అని చెప్పారు. కానీ డిప్యూటీ సీఎంతో పాటు ఇద్దరు మంత్రులు రావడం.. ఫలితాలను అర గంట ఆలస్యంగా విడుదల చేయడం అయోమయానికి గురి చేసింది.

## ఢిల్లీ పర్యటనలో బిజీగా సీఎం చంద్రబాబు



(మొదటి పేజీ తరువాయి)

ప్రధానంగా రాజ్యసభ ఉప ఎన్నికలపై చర్చించినట్టుగా తెలుస్తోంది.. ఏపీ నుంచి ఖాళీ అయిన రాజ్యసభ స్థానాన్ని భర్తీ చేసే అంశంపై నిర్ణయం తీసుకున్నట్టుగా సమాచారం.. విజయసాయి రెడ్డి రాజీనామాతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ప్రధానంగా చర్చ జరిగినట్టుగా చెబుతున్నారు.. నామినేషన్ దాఖలుకు ఈ నెల 29వ తేదీ తుది గడువు ముగియనుంది. ఇప్పటి వరకు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన మొత్తం నలుగురు రాజ్యసభ సభ్యులు రాజీనామా చేశారు.. మోపిదేవి వేంకట రమణ, బీద మస్తాన్ రావు, ఆర్ కృష్ణయ్య, విజయసాయి రెడ్డి.. రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామాలు చేయగా, ఇప్పటికి మూడు స్థానాలు భర్తీ చేశారు.. ఇక, మిగిలిపోయిన నాల్గో స్థానం భర్తీపై బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరిగాయని తెలుస్తోంది.. ఖాళీ అయిన స్థానాలకు ఇద్దరు టీడీపీ నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీష్, బీద మస్తాన్ రావు ఎన్నిక కాగా, మూడవ స్థానాన్ని బీజేపీ.. ఆర్ కృష్ణయ్యతో భర్తీ చేసింది.. నాలుగవ స్థానాన్ని భర్తీ చేసే అంశంపై ఈ రోజు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షాతో టీ-డీపీ జాతీయ అధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబు కీలక సమాలోచనలు చేశారు.. దీనిపై ఈరోజో..రేపో.. అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందంటున్నారు..ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం దిల్లీలో కేంద్ర జల్‌శక్తి శాఖ మంత్రి సీఆర్‌పాటిల్‌తో భేటీ- అయ్యారు. పోలవరం, బనకచర్ల ప్రాజెక్టులపై చర్చించారు. ఈ సమావేశంలో కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెదేపా ఎంపీలు పాల్గొన్నారు. మే 2న ప్రధాని మోదీ అమరావతి రానున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లపై అమిత్‌షాతో చంద్రబాబు చర్చించారు.

## ప్రభుత్వ ప్రాధాన్యలను గుర్తించి పనిచేయండి

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిష్టాత్మకమైన ఇందిరమ్మ ఇండ్లు, భూభారతి చట్టం అమలుపై కలెక్టర్లు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి మంగళవారం నాడు చీఫ్ సెక్రటరీ శ్రీమతి శాంతికుమారితో కలిసి భూభారతి ,ఇందిరమ్మ ఇండ్లు, ఎల్ ఆర్ ఎస్ తదితర అంశాలపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన చిరస్మరణీయమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చామని ఈ చట్టాన్ని అమలు చేయవలసిన బాధ్యత కలెక్టర్లదేనని స్పష్టం చేశారు. భూభారతి చట్టంపై పైపైనే కాకుండా లోతుగా అధ్యయనం చేసి ప్రజల్లోకి వెళ్లాలని కలెక్టర్‌సకు సూచించారు. భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలుచేస్తున్న నాలుగు మండలాల్లోని 56 రెవెన్యూ గ్రామాలకు గాను 16 గ్రామాల్లో ఈనెల 17వ తేదీ నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని, ఇప్పటివరకు ఈసదస్సుల్లో భూ సమస్యలకు సంబంధించి ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో 1076, నారాయణపేట జిల్లా మద్దూర్ లో 233, కామారెడ్డి జిల్లా లింగంపేట 810 ,ములుగు జిల్లా వెంకటాపురంలో 3786 మొత్తం 5,905 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈనెల 30వ తేదీలోగా పైలట్ మండలాల్లో రెవెన్యూ సదస్సులను పూర్తిచేయాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నాలుగు పైలట్ మండలాల్లో వచ్చిన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మే మొదటి వారంలో హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లోని ఒక్కో మండలాన్ని పైలట్ మండలంగా తీసుకొని 28 మండలాల్లో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని తెలిపారు. దీనికిముందు ఆ నాలుగు మండలాల్లోని తహశీల్దార్ నేతృత్వంలోని అధికారుల బృందం, ఈ 28 మండలాల్లోని తహశీల్దార్, డిప్యూటీ- తహశీల్దార్, మరో ఇద్దరు అధికారులకు భూభారతి చట్టంపై వర్క్‌షాపు నిర్వహించడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో 605 మండలాలకు గాను 159 మండలాల్లో భూభారతిపై అవగాహనా సదస్సులు నిర్వహించడం జరిగిందన్నారు. సిసిఎల్ఎ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తులను కూడా పైలట్ మండలాల్లోని రెవెన్యూ సదస్సులలో చేర్చాలని సూచించారు. వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని యుద్ధప్రాతిపదికన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక పక్రియను మే మొదటివారంలోగా పూర్తిచేసి నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రిగారు కలెక్టర్లను ఆదేశించారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారులను ఎంపిక చేయాలని, 200 దరఖాస్తులకు ఒక గెజిటెడ్ అధికారిని నియమించి అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని, అనర్హులను ఎంపిక చేస్తే ఆ గెజిటెడ్ అధికారిదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లను 400 చదరపు అడుగులకు తగ్గకుండా 600 చదరపు అడుగులకు మించకుండా నిర్మాణం జరిగితేనే డబ్బులు విడుదల చేయాలని సూచించారు. నిర్మాణదశలను బట్టి లబ్దిదారులకు ప్రతిసోమవారం నాడు వారి ఖాతాలోనే నేరుగా డబ్బులను జమచేయాలని సూచించారు. లబ్దిదారులకు తక్కువ ధరకు స్టీల్ సిమెంట్ ఇచ్చేవిధంగా త్వరలో పరిశ్రమల శాఖామంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి ఆయా పరిశ్రమల యాజమాన్యాలతో సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. ఎల్ ఆర్ ఎస్ కు గడువు ఈనెల 30 వ తేదీతో ముగుస్తుందని మరో సారి గడువు పెంచే ఆలోచన ప్రభుత్వానికి లేదని మంత్రిగారు స్పష్టం చేశారు. మరో వారంరోజుల వ్యవధి మాత్రమే ఉందని ప్రభుత్వం కల్పించిన 25 శాతం రాయితీని ఉపయోగించుకోవాలన్నారు. ఎల్.ఆర్.ఎస్ అమలులో కలెక్టర్ల పనితీరు అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్, ఎమ్ ఎ యూడీ మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శి దానకిశోర్ ,హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ విపి గౌతమ్, సిసిఎల్ ఎ డైరెక్టర్ మకరంద్, పాల్గొన్నారు. ధరణి భారంగా మారడంతోనే భూభారతి

# సివిల్స్ టాపర్ శక్తి

తొలి 25 ర్యాంకుల్లోనూ 11 ర్యాంకులను అతివలు సాధించి తమ సత్తా చాటారు. అలాగే టాప్%-%25లో ఇద్దరు తెలుగువాళ్లు ర్యాంకులు సాధించారు. తొలి 1,009 ర్యాంకుల్లో 725 మంది పురుషులు, 284 మంది మహిళలు ఉన్నారు. పరీక్షల్లో విజయం సాధించిన వారిలో జనరల్ కేటగిరీ నుంచి 335 మంది ఎంపికవగా ఆర్థికంగా వెనకబడిన వర్గాల నుంచి 109 మంది ఎంపికయ్యారు. ర్యాంకర్లలో 318 మంది బీసీలు, 160 మంది ఎస్సీలు, 87 మంది ఎస్టీలు ఉన్నారని యూపీఎస్సీ తెలిపింది. మొత్తంగా 1,129 ఖాళీలు ఉన్నట్లు కమిషన్ గతంలో పేర్కొంది. వాటిలో 180 ఐఏఎస్, 55 ఐఎఫ్ఎస్, 147 ఐపీఎస్, 605 గ్రూప్%-%ఏ పోస్టులు, 142 గ్రూప్-బీ పోస్టులు ఉన్నాయి.

**భిన్న నేపథ్యాలు..**

ఆలిండియా టాపర్‌గా నిలిచిన శక్తి దూబే ఎటువంటి కోచింగ్ తీసుకోకుండానే ఐదో ప్రయత్నంలో ర్యాంక్ సాధించగా రెండో ర్యాంకర్ హర్షితా గోయల్ మూడో ప్రయత్నంలో సివిల్స్‌కు ఎంపికైంది. ఆమె ప్రస్తుతం చార్టర్డ్ అకౌంటెంట్‌గా ప్రాక్టీస్ చేస్తోంది. ఇక మూడో ర్యాంక్ సాధించిన 26 ఏళ్ల డోంగ్రే అర్చిత్ పరాగ్ స్వస్థలం మహారాష్ట్రలోని పుణే. అతను తమిళనాడులోని వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ పూర్తిచేశాడు.గతంలో ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేశాడు. 2023లో సివిల్స్ పరీక్షలో 153వ ర్యాంక్ సాధించినా మెరుగైన ర్యాంక్ కోసం ఈసారి ప్రయత్నించి అందులో సఫలీకృతమయ్యాడు. కంప్యూటర్ ఇంజనీరింగ్ చదివిన గుజరాత్‌వాసి, నాలుగో ర్యాంకర్ మార్గి చిరాగ్ షా ఐదో ప్రయత్నంలో సివిల్స్‌కు ఎంపికైంది. రెండో ప్రయత్నంలో ఐదో ర్యాంక్ సాధించి సివిల్స్‌కు ఎంపికైన 24 ఏళ్ల ఆకాశ్ గార్గ్ ఢిల్లీ గురుగోవింద్ సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్సిటీలో బీటెక్ చదివాడు.

**మొత్తం 50 మందికిపైగా తెలుగు అభ్యర్థుల ఎంపిక!**

సివిల్ సర్వీసెస్%-%2024 పరీక్షల ఫలితాల్లో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. మొత్తంగా 50 మందికిపైగా తెలుగు తేజాలు ర్యాంకులు సాధించారు. వరంగల్ జిల్లా శివనగర్‌కు చెందిన ఎట్టబోయిన సాయి శివాని అఖిల ఆలిండియా 11వ ర్యాంకు సాధించి తెలుగు రాష్ట్రాల్లో ప్రథమ స్థానంలో నిలిచారు. యూపీఎస్సీ ప్రకటించిన 1,009 మంది ర్యాంకర్లలో దాదాపు 50 మందికిపైగా తెలుగు రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులున్నట్లు సమాచారం. వారిలో టాప్%-%20లో బన్న వెంకటేష్ 15వ ర్యాంకు సాధించగా 100 లోపు ర్యాంకులు సాధించిన వారిలో రావుల జయసింహారెడ్డి 46వ ర్యాంక్, చింతకింది శ్రవణ్‌కుమార్‌రెడ్డి 62వ ర్యాంకు, సాయి చైతన్య జాదవ్ 68వ ర్యాంకు ఉన్నారు. అలాగే ఎన్.చేతనరెడ్డి 110వ ర్యాంకు, చెన్నంరెడ్డి శివ గణేష్ రెడ్డి 119వ ర్యాంకు, నేలటూరు శ్రీకాంత్‌రెడ్డి 151వ ర్యాంకు సాధించారు. నెల్లూరు సాయితేజ 154వ ర్యాంకు, కొలిపాక శ్రీకృష్ణ సాయి 190వ ర్యాంకు సొంతం చేసుకున్నారు.

**230 మందితో రిజర్వ్ జాబితా..**

యూపీఎస్సీ నిబంధనల ప్రకారం మరో 230 మందిని సంస్థ రిజర్వ్ జాబితాలోకి చేర్చింది.

## సమష్టితత్వంతో ఏదైనా సాధ్యమని హిరోషిమా చాటింది

(మొదటి పేజీ తరువాయి)

హిరోషిమా నగరానికి రావడం ఎంతో ఆనందంగా ఉంది'అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హిరోషిమా అసెంబ్లీలో మాట్లాడుతూ పేర్కొన్నారు. జపాన్ పర్యటనలో చివరి రోజైన మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబుతో కూడిన తెలంగాణ రైజింగ్ బృందం బిజీబిజీగా గడిపింది. రెండో ప్రపంచ యుద్ధంలో భాగంగా 1945 ఆగస్టు 6న అమెరికా జరిపిన అణు బాంబు దాడిలో నామరూపాల్లేకుండా ధ్వంసమైన హిరోషిమా నగరంలో సీఎం రేవంత్ బృందం పర్యటించింది. వివిధ ప్రాంతాలను సందర్శించడంతోపాటు పలువురు వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతో సమావేశమైంది. తొలుత హిరోషిమా ప్రిఫెక్చురల్ (రాష్ట్ర ప్రభుత్వం) అసెంబ్లీకి రేవంత్ బృందం విచ్చేయగా వారికి స్పీకర్ తకాషి నకమోటో, శాసనసభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి లాంటి విలువలను పంచుకుందాం. పెట్టుబడులకు పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చాం. కలసికట్టుగా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దాం'అని అక్కడి ప్రభుత్వాన్ని కోరారు. ఇప్పటికే 50కిపైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో పనిచేస్తున్నాయని.. మరిన్ని కంపెనీలను ఏర్పాటు చేయాలని అక్కడి పారిశ్రామికవేత్తలను కోరారు.పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు. అలాగే హిరోషిమా డిప్యూటీ గవర్నర్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు.

# చుట్టుముట్టి కాల్చేశారు!

కాల్పులకు తెగబడ్డట్టు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఊహించని దాడితో హాహాకారాలు చెలరేగాయి. పర్యాటకులంతా ప్రాణభయంతో తలో దిక్కు పరుగులు తీశారు. చుట్టూ మైదాన ప్రాంతం కావడంతో కనీసం దాక్కునే వీలు కూడా లేకుండా పోయింది. ఆ క్రమంలో రెండు పర్యాటకుల బస్సులను కూడా ఉగ్రవాదులు అడ్డుకున్నట్టు సాక్షులు తెలిపారు. వారిని ఒక్కొక్కరిగా పేర్లడుగుతూ బస్సుల్లోంచి కిందకు దించారు. హిందువులను మాత్రమే టార్గెట్ చేశారు. పేరు తప్పు చెప్పారని అనుమానం వస్తే ప్యాంట్లు విప్పించి నిర్ధారించుకున్నారు. తర్వాత పాయింట్ బ్లాంక్‌లో కాల్చేశారు. దాంతో 26 మంది పర్యాటకులు నిస్సహాయంగా నేలకొరిగారు. 20 మందికి పైగా గాయపడ్డారు. ఎటు చూసినా శవాలు, తూటా గాయాలకు కుప్పకూలి లేవలేక అల్లాడుతున్న వాళ్లతో పరిస్థితి భీతావహంగా మారింది.

**ఉగ్రమూకల కోసం గాలిస్తున్న ఆర్మీ జవాన్లు**

మృతదేహాల వద్ద మహిళలు గుండెలవిసేలా రోదిస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. "తూటా నా భర్త తలలోంచి దూసుకెళ్లింది. నా కళ్లముందే కన్నుమూశాడు" అంటూ ఓ మహిళ హృదయవిదారకంగా విలపించింది. తన పక్కనున్న ఏడుగురు తీవ్రంగా గాయపడ్డట్టు తెలిపింది. ముష్కరులు జమ్మూలోని కిష్త్వార్ గుండా పాక్ నుంచి చొరబడి కొకెర్‌నాగ్ మీదుగా వచ్చిపడ్డట్టు భావిస్తున్నారు.బొమ్మనహళ్లి: భార్య, కుమారునితో కలిసి అప్పటిదాకా ప్రకృతిని ఆస్వాదించాడు. ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ సరదాగా గడిపాడు. కాసేపటికే వాళ్ల కళ్లముందే ఉగ్ర కాల్పులకు బలయ్యాడు. కర్నాటకలోని శివమొగ్గకు చెందిన మంజునాథ్‌రావ్ అనే 47 ఏళ్ల రియల్టర్ విషాదాంతమిది. విహారయాత్ర కోసం భార్య పల్లవి, కుమారునితో కలిసి 19వ తేదీన ఆయన కశ్మీర్ వెళ్లారు. బైసారన్‌లో ఉండగా కాల్పులు చోటుచేసుకున్నాయి. మంజునాథ్ తూటాలకు బలవగా భార్య, కుమారుడు అభిజేయ సురక్షితంగా బయటపడ్డారు. ఉగ్రవాదులు తమను కావాలనే వదిలేశారని పల్లవి చెప్పారు. "ఆ సమయంలో 500 మంది దాకా పర్యాటకులం ఉన్నాం. అప్పుడే గుర్రం దిగాం. నా కొడుకు తినేందుకు ఏమైనా దొరుకుతుందా అని నా భర్త దగ్గర్లోని హొటల్లో విచారిస్తున్నారు. అబ్బాయితో పాటు నేనక్కడికి వెళ్తుండగానే కాల్పుల శబ్దం వచ్చింది. ఆర్మీ జవాన్లు కాల్పులు జరుపుతున్నారనుకున్నాం. కానీ జనం పరుగులు చూసి నేను కూడా పరిగెత్తాను. అప్పటికే నా భర్త రక్తపు మడుగులో పడి ఉన్నాడు. ముగ్గురు ఉగ్రవాదులు బిస్మిల్లా, బిస్మిల్లా అంటున్నారు. వాళ్లు హిందువులను మాత్రమే లక్ష్యం చేసుకున్నారు. మగవారిని తీవ్రంగా కొడుతున్నారు. "నా భర్తను ఎందుకింత దారుణంగా హత్య చేశారు, నన్నూ చంపెయ్యండి అన్నాను. 'మా అమ్మను, నన్ను కూడా చంపండిరా' అని నా కొడుకు కూడా గట్టిగా అరిచాడు. అయినా వాళ్ల గుండెలు కరగలేదు. 'మిమ్మల్ని చంపేది లేదు. ఇక్కడ జరిగింది పోయి మీ మోదీకి చెప్పుకొ'మ్మన్నారు. కశ్మీర్ చూడాలనేది నా భర్త కల. మా కర్మ కొద్దీ ఇక్కడికొచ్చాం" అంటూ ఆమె గుండెలవిసేలా రోదించిన తీరు స్థానికులను కంటతడి పెట్టించింది.

# నేడు హైదరాబాద్ స్థానిక ఎమ్మెల్సీ ఎన్నిక

## మజ్లిస్, బిజెపి మధ్యే పోటీ

## భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. బుధవారం 23న జీహెచ్ఎంసీలో హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 వరకు పోలింగ్ జరగనుంది. ఈఎన్నికకు సంబంధించి 25న కౌంటింగ్ చేసి ఫలితాల ప్రకటిస్తారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలోనే పోలింగ్, కుటింగ్ కు ఏర్పాట్లు- చేశారు. న్నికకు ఎక్స్ అఫిషియో సభ్యులు, కార్పొరేటర్లకు రెండు వేరువేరు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు- చేశారు. ఎంఐఎం, బీజేపీ పార్టీల మధ్య జరగనున్న ఎమ్మెల్సీ పోటీ జరగనుంది.. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగనున్నారు.. ఎన్నికలో మొత్తం ఓటర్లు సంఖ్య 112.. అందులో కార్పొరేటర్ల సంఖ్య 81.. ఎక్స్ ఆఫీషియో సభ్యుల సంఖ్య 31 ఉంది..పార్టీల వారిగా బలాబలాలు చూస్తే.. ఎంఐఎంకు 41 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 50 మంది ఓటర్లు ఉన్నారు. బీజేపీకి 18 కార్పొరేటర్లు, 6 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓట్లు ఉన్నాయి. కాంగ్రెస్ కు ఏడుగురు కార్పొరేటర్లు, ఏడుగురు ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 14 మంది ఉండగా.. బీఆర్ఎస్‌కు15 కార్పొరేటర్లు, 9 ఎక్స్ ఆఫీషియో సభ్యులు మొత్తం 24 మంది ఓటర్లు ఉన్నారు. సరిపడ సంఖ్య బలం లేకున్నా తొలిసారి హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల బరిలో నిలిచింది బీజేపీ.. 22 ఏళ్ళ తర్వాత హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికలకు పోలింగ్ జరగనుంది..

# కొందరు రేవంత్ సైన్యంలా పనిచేస్తున్నారు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కొందరు పోలీసులు రేవంత్ టీమ్‌లాగా పనిచేస్తున్నారని మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి సర్కార్ వ్యవహార శైలిని, పోలీసుల తీరును ఎన్‌హెచ్ఆర్సీ తీవ్రంగా తప్పుబట్టింది. ఎన్‌హెచ్ఆర్సీ నివేదిక తర్వాతైనా రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి. బాధ్యులైన పోలీసులను సర్వీసు నుంచి తొలగించాలి. లేదంటే సుప్రీం కోర్టును ఆశ్రయిస్తాం. హైకోర్టు స్టే ఇచ్చినా భూసేకరణ చేస్తున్నారని తెలిసింది. దానిని వెంటనే నిలిపివేయాలి. మూడేళ్లలో మా పార్టీ అధికారంలోకి వస్తుంది. అతి చేసే అధికారులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని కేటీ-ఆర్ అన్నారు. లగచర్ల ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. గిరిజనుల పట్ల జరిగిన అన్యాయాన్ని, పోలీసుల ప్రవర్తనను, రాష్ట్ర ప్రభుత్వ తీరును ఆయన తీవ్రంగా విమర్శించారు. లగచర్ల గ్రామస్తుల హక్కుల కోసం బీఆర్ఎస్ పోరాడుతుందంటూ ఢంకా మోగించారు. బీఆర్ఎస్ బహిరంగ సభ కోసం లగచర్ల గిరిజన ఆడబిడ్డలు స్వచ్ఛందంగా లక్ష రూపాయలు విరాళంగా అందించారు. ఇది రాజకీయ సభలకు సాధారణంగా లభించే విరాళం కాదు, వారి ఆత్మబలమైన సంకేతం. బీఆర్ఎస్ లాంటి పార్టీ మాకు అండగా ఉంది కాబట్టే మేము ఈ సహాయం చేస్తున్నాం అని ఆడబిడ్డలు పేర్కొనడం విశేషం. ప్రభుత్వం 40 మంది లగచర్ల రైతులను అరెస్టు చేసి జైళ్లలో చిత్రహింసలకు గురిచేసిందని కేటీఆర్ ఆరోపించారు. ముఖ్యంగా హీర్యా నాయక్ అనే రైతుకు గుండెనొప్పి వచ్చినప్పుడు కూడా పోలీసులు కట్టేసిన సంకెళ్లతోనే ఆసుపత్రికి తరలించారని, ఇది మానవత్వానికి వ్యతిరేకమని మండిపడ్డారు. లగచర్ల ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్, ఎస్సీ-ఎస్టీ కమిషన్‌లు స్పందించాయని, పోలీసులు అప్రజాస్వామికంగా ప్రవర్తించారని రిపోర్ట్‌లో పేర్కొన్నట్లు కేటీఆర్ వెల్లడించారు. పోలీసులు ప్రయివేటు- సైన్యంలా, మానవ మృగాల్లా ప్రవర్తించారన్న ఆరోపణలు నిజమయ్యాయఅని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో చెట్ల నరకడం, లగచర్ల రైతులపై దాడి వంటి అంశాలపై సుప్రీంకోర్టు నియమించిన కమిటీ-, జాతీయ మానవ హక్కుల సంఘం తీవ్ర విమర్శలు చేసినట్లు- కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి నైతిక పరాభవంగా నిలిచిందన్నారు.రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యేగా, హోంమంత్రిగా, ముఖ్యమంత్రిగా ఉండడానికి అర్హత కోల్పోయారు. వెంటనే సీఎం పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. కొడంగల్ ప్రాంతంలోని ఆడబిడ్డలకు జరిగిన అవమానం వల్ల రేవంత్ రెడ్డి వారికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని కేటీఆర్ స్పష్టం చేశారు. లగచర్ల రైతులపై దాడి చేసిన పోలీసులను సర్వీసు నుండి తొలగించాలని డిమాండ్ చేసిన కేటీఆర్, చర్యలు తీసుకోకపోతే మళ్లీ సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చేసిన తప్పులకు పదవీ విరమణ తర్వాత కూడా వదిలిపెట్టమని అధికారులకు హెచ్చరికలు చేశారు. ప్రభుత్వం లగచర్లలో భూసేకరణ చర్యలను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ప్రజల భూములను బలవంతంగా స్వాధీనం చేసుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించింది.ఏప్రిల్ 27న నిర్వహించనున్న భారాస రజతోత్సవానికి వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామానికి చెందిన మహిళలు విరాళం ఇచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఆ మొత్తాన్ని అందజేశారు.




# చిత్ర పరిశ్రమకు ప్రభుత్వ ప్రోత్సాహం

## గద్దర్ అవార్డుల ఏర్పాటు అందుకే: భట్టి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. తెలుగు చిత్రాలను మాత్రమే కాదు.. ఉర్దూ చిత్రాలను కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. గద్దర్ తెలంగాణ చలన చిత్ర అవార్డులపై నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ గుండె చప్పుడును తన పాటల ద్వారా విశ్వవ్యాప్తం చేసిన గొప్ప వ్యక్తి గద్దర్. చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ గద్దర్ బాణి, పాటలను అనుకరిస్తారు. గద్దర్ తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోశారు. ఆయన పేరు మీద అవార్డులు ప్రదానం చేయడం హర్షణీయం. హైదరాబాద్‌లో జరిగే చలన చిత్ర అవార్డులు ఘనంగా నిర్వహించాలి. అందుకు కావాల్సిన సహాయ సహకారాలను ప్రభుత్వం నుంచి అందిస్తామని అన్నారు. జూన్ 14న గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డుల ప్రదానోత్సవం ఉంటుందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు పేర్కొన్నారు. హెచ్ఐసీసీ వేదిగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. 14 ఏళ్ల తర్వాత ప్రభుత్వం ఇస్తున్న ఈ పురస్కారాల ఎంపిక కోసం 15 మంది సభ్యులతో జ్యూరీ ఏర్పా-టైంది. జ్యూరీ కమిటీకి ఛైర్‌పర్సన్‌గా నటి జయసుధను ఎంపిక చేశారు.

# చెన్నమనేని రమేశ్ పౌరసత్వం వ్యవహారంలో కొత్త ట్విస్ట్

## చెన్నమనేనిపై డీజీపీకి విప్ ఆది శ్రీనివాస్ ఫిర్యాదు

వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ పౌరసత్వం వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. చెన్నమనేని రమేశ్ భారత పౌరసత్వం కలిగి లేనప్పటికీ, తప్పుడు పత్రాలు సమర్పించి గతంలో ఎన్నికల్లో పోటీ చేశారని ఆరోపిస్తూ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో ఈ ఫిర్యాదు అందజేశారు. చెన్నమనేని రమేశ్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ ఫిర్యాదులో కోరారు.తన భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ చెన్నమనేని రమేశ్ గతంలో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, ఆయన దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ బి. విజయ్‌సేన్ రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం ఇటీవల కొట్టివేసింది. అంతేకాకుండా, ఈ కేసులో ఫిర్యాదుదారుగా ఉన్న ఆది శ్రీనివాస్‌కు రూ. 25 లక్షలు, తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ (లీగల్ సర్వీసెస్ అథారిటీ)కి రూ. 5 లక్షలు కోర్టు ఖర్చుల కింద చెల్లించాలని రమేశ్‌ను హైకోర్టు ఆదేశించింది.హైకోర్టు ఆదేశాల మేరకు, చెన్నమనేని రమేశ్ సోమవారం డిమాండ్ డ్రాఫ్ట్ (డీడీ) రూపంలో ఈ మొత్తాలను ఆది శ్రీనివాస్‌కు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి అందజేశారు.



# రైతుల గురించి మాట్లాడే అర్హత బిఆర్ఎస్‌కు లేదు

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్,(క్రైమ్ మిర్రర్):** నూతన సాంకేతిక పరిజ్ఞానం రైతులకు అందించటమే రైతు మహోత్సవం ప్రధాన లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తేల్చి చెప్పారు. నిజాం సాగర్, శ్రీరాం సాగర్ ప్రాజెక్టుల పూడికను తీయటానికి త్వరలో టెండర్లు పిలుస్తామని ఆయన వెల్లడించారు. అయితే, బీఆర్ఎస్ రైతుల వ్యతిరేక పార్టీ.. బీఆర్ఎస్ రైతులను నట్టేటా ముంచిందని ఆరోపించారు. రైతుల గురించి మాట్లాడే అర్హత బీఆర్ఎస్ పార్టీకి లేదని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ పేర్కొన్నారు. నిజామాబాద్ జిల్లాలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ మీడియాతో మాట్లాడుతూ.. మాది రైతు ప్రభుత్వం.. అందుకే నిజామాబాద్ లో రైతు మహోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. నిజామాబాద్ జిల్లాలో కొత్త షుగర్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్సీ మహేష్ గౌడ్ తెలిపారు. 10 ఏళ్ళల్లో నిజామాబాద్ జిల్లాకు బీఆర్ఎస్ పార్టీ ఏం చేసిందో కేటీఆర్, కేసీఆర్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇక, బీఆర్ఎస్ పని అయిపోయింది.. మళ్ళీ మాదే అధికారం, రాబోయే ఎన్నికల్లో 90 నుంచి 100 సీట్లు- గెలిచి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే, కేసీఆర్ ఫామ్ హౌస్ కి పరిమితం అయ్యారు.. ఇన్ డైరెక్ట్ గా బీజేపీకి మద్దతిచ్చి బీఆర్ఎస్ ఆత్మహత్య చేసుకుంది అని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల నాటికి తెలంగాణ ముఖ చిత్రంలో బీఆర్ఎస్ అనేది ఉండదని మహేష్ కుమార్ గౌడ్ చెప్పుకొచ్చారు.

# ఆ విషయంలో వైఎస్ రాజశేఖరరెడ్డితోనే పోటీపడ్డాను

**కాంగ్రెస్ సీనియర్ నేత జీవన్ రెడ్డి**

**తనకు ముఖ్యమంత్రిస్థాయి వ్యక్తులతోనే పోటీ ఉంటుందని వ్యాఖ్య**

**జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌పై విమర్శలు**

**పదేళ్లలో చేయని అభివృద్ధి ఇప్పుడు చేస్తారా? అని ప్రశ్న**

**బీఆర్ఎస్ అరాచకాలపై పోరాడి కాంగ్రెస్‌ను అధికారంలోకి తెచ్చామని వ్యాఖ్య**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన పోటీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులతోనే ఉంటుందని స్పష్టం చేశారు. గతంలో అభివృద్ధి విషయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పోటీ పడ్డానని గుర్తు చేసుకున్నారు. జగిత్యాలలో మీడియాతో మాట్లాడిన ఆయన, జగిత్యాల శాసనసభ్యుడు సంజయ్ కుమార్‌పై మరోసారి విమర్శనాస్త్రాలు సంధించారు. ఎమ్మెల్యే పనితీరును ప్రశ్నించారు. గత పదేళ్లలో జరగని అభివృద్ధి ఇప్పుడు కొత్తగా జరుగుతుందా? అని నిలదీశారు. ఎమ్మెల్యే సంజయ్‌కు తమ కంటే ఎక్కువ రాజకీయ అనుభవం ఉందా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అరాచకాలపై తాము నిరంతరం పోరాటం చేశామని, ఆ పోరాట ఫలితంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని జీవన్ రెడ్డి అన్నారు.

# హైదరాబాద్ మెట్రో రైలుకు బెట్టింగ్ యాప్స్ సెగ.. హైకోర్టులో పిల్

**హైదరాబాద్ మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్స్ ప్రచారం ఆరోపణలు**

**హైకోర్టులో మెట్రో సంస్థపై ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు**

**న్యాయవాది నాగూర్‌బాబు పిటిషన్**

ప్రతివాదులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఈడీలను చేర్చిన న్యాయవాది తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ల సెగ తాజాగా హైదరాబాద్ మెట్రో రైలు సంస్థను కూడా తాకింది. మెట్రో రైళ్లలోనూ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన ప్రచారాలు నిర్వహించారంటూ ఆరోపిస్తూ తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. న్యాయవాది నాగూర్‌బాబు ఈ పిల్‌ను దాఖలు చేశారు.ప్రజా రవాణా వ్యవస్థగా అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన మెట్రో రైలు సంస్థ, చట్టవిరుద్ధమైన బెట్టింగ్ యాప్‌లను ప్రోత్సహించడంపై చర్యలు తీసుకోవాలని పిటిషనర్ న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. ఈ వ్యాజ్యంలో కేంద్ర ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్), డీజీపీ, హైదరాబాద్ మెట్రో రైలు మేనేజింగ్ డైరెక్టర్ (ఎండీ) సహా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం, తదుపరి విచారణను ఈ నెల 24వ తేదీకి వాయిదా వేసింది.బెట్టింగ్ యాప్‌ల బారిన పడి తెలుగు రాష్ట్రాల్లో ఎంతో మంది యువత ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా, కొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్న నేపథ్యంలో ఈ వ్యవహారం తీవ్రత సంతరించుకుంది. ఇప్పటికే ఈ కేసులో భాగంగా పలువురు సినీ ప్రముఖులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, యూట్యూబర్‌లపై పోలీసులు కేసులు నమోదు చేసి, కొందరికి నోటీసులు జారీ చేయగా, మరికొందరిని విచారించిన విషయం తెలిసిందే.

# మాజీ ఎమ్మెల్యే రమేశ్‌పై ఫిర్యాదు

**పౌరసత్వం లేకున్నా పోటీపై చర్య తీసుకోండి : ఆది**

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్‌పై ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డీజీపీకి ఫిర్యాదు చేశారు. భారత పౌరసత్వం లేకున్నా తప్పుడు పత్రాలతో ఎన్నికల్లో పోటీ- చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. చెన్నమనేనిపై చర్యలు తీసుకోవాలని డీజీపీని కోరారు. ఇప్పటికే చెన్నమనేనిపై సీడీఐ అధికారులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. కేసు వివరాలు అందించడానికి బుధవారం తమ కార్యాలయానికి రావాలని ఆది శ్రీనివాస్‌ను పిలిచారు. తన పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం ఇచ్చిన ఉత్తర్వులను మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేశ్ హైకోర్టులో సవాల్ చేయగా... ఆయన పిటిషన్‌ను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి కొట్టివేసిన విషయం తెలిసిందే. అంతేకాదు.. కోర్టు ఆదేశంతో పౌరసత్వంపై ఫిర్యాదు చేసిన ఆది శ్రీనివాస్‌కు రూ.25 లక్షలు, లీగల్ సర్వీసెస్ అథారిటీకి రూ.5 లక్షలను చెల్లించాలని ఆదేశించింది. దీంతో సోమవారం ఆ నగదును చెన్నమనేని డీడీ రూపంలో అందజేశారు.

# కమలాపురం కేసు కొట్టివేత కు పాడి పిటిషన్

## తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కరీంనగర్ జిల్లా కమలాపురం పోలీస్‌స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. గతేడాది నవంబర్ 1న ఎన్నికల ప్రచారసభ నిర్వహించిన కౌశిక్‌రెడ్డి.. ఓటర్లు తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని వ్యాఖ్యానించారు. దీనిపై ఎన్నికల నోడల్ అధికారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో కమలాపురం పోలీసులు కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు నిర్వహించి అభియోగపత్రం దాఖలు చేశారు. రాజకీయ కక్షల కారణంగానే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేశారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఆత్మహత్య పేరుతో ఎన్నికల ప్రచారసభలో ఓటర్లను బెదిరించారని ప్రభుత్వ తరఫు న్యాయవాది అన్నారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘించినందుకే నోడల్ అధికారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.

## ఎడిటోరియల్



# యువ ఓటర్లు లక్ష్యంగా బిజెపి కార్యాచరణ

## జాతీయ భావాలతో ఆకట్టుకునేలా వ్యూహం

బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి మార్చాక బిజెపిలో కొంత ఊపు తగ్గింది. తెలంగాణలో అధికారంలోకి చవ్చే ఛాన్స్ ఉన్నా కోల్పోయిందన్న విమర్శలు ఉన్నాయి. ఇప్పుడు బిజెపి మళ్లీ పుంజుకునేలా యత్నాలు చేస్తోంది. ఈ దశలో కొత్త అధ్యక్షుడు ఎవరన్న చర్చ సాగుతోంది. సమర్థత కన్నా కులాల కుంపట్లు బిజెపిలో అగ్గి రాజేస్తున్నాయి. బిసిలకే అంటూ కొత్త నినాదం బయలు దేరింది. కిషన్ రెడ్డి కేంద్రమంత్రిగా, పార్టీ అధ్యక్షుడిగా ఇంకా కొనసాగుతున్నందన ఆయన అటు కేంద్రంలోనూ..ఇటు రాష్ట్రంలోనూ దృష్టి పెట్టాల్సి వస్తోంది. ఇదే క్రమంలో తెలంగాణలో పార్టీ పటిష్టతపైనా పెద్దలతో చర్చిస్తున్నట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో ఓట్ల వేసేది ఎక్కువగా యువతేనని బీజేపీ భావిస్తోంది. సైలెంట్ ఓటింగ్ ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం తెలుగు రాష్ట్రాలతోపాటు దేశ

వ్యాప్తంగా ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్యనే ఎక్కువ. తెలంగాణలో మొత్తం 3కోట్ల 03లక్షల మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి ఓటరు ఎన్‌రోలింగ్ జాబితాలో దాదాపు 4లక్షల మంది 18-19 సంవత్సరాల వయసు ఉన్న కొత్త ఓటర్లు చేరుతున్నారు. మొత్తం ఓటర్లలో యువ ఓటర్ల సంఖ్య కోటికిపైనే ఉంటుందని, ప్రతీ ఎంపీ , అసెంబ్లి సెగ్మెంట్‌లో వీరి ఓట్లు గెలుపోటములను నిర్ణయిస్తాయని బీజేపీ అంచనా వేస్తోంది.అందుకే యువత ఓట్లను పొందాలంటే జాతీయవాద అంశాలపై వరుస కార్యక్రమాలను నిర్వహించాలని బీజేపీ అధిష్టానం రోడ్ మ్యాప్ ఇచ్చినట్లుగా తెలస్తోంది. ఈ క్రమంలో తెలంగాణ అసెంబ్లీలో చాపకింద నీరులా విస్తరించి అధికారాన్ని చేజిక్కించుకోవాలని బీజేపీ ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. జాతీయవాద అంశాలతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించింది. జాతీయవాద అంశాలను ప్రజల్లో మరీముఖ్యంగా యువతరాన్ని ఆకట్టుకునేవిధంగా ప్రస్తావిస్తూనే స్థానిక సమస్యలను కూడా లేవనెత్తాలని భావిస్తోంది. ఎంపి ఎన్నికల్లో మంచి ఫలితాలు రావడంతో ఇప్పటి నుంచే వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధం కావాలని పార్టీ యోచిస్తోంది. జాతీయవాద అంశాలపై విస్తృత కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించడం వెనక యువత ఓట్లను కొల్లగొట్టడమే కాషాయ పార్టీ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది. దీర్ఘకాలిక వ్యూహం లక్ష్యంగా చేసుకుని వరుసగా జాతీయవాదాన్ని తట్టిలేపే కార్యక్రమాలకు రూపకల్పన చేసింది. అధిష్టానం ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ప్రతి జిల్లాకు , ప్రతి అసెంబ్లి నియోజకవర్గానికి ప్రత్యేకంగా కో.ఆర్డినేటర్లను నియమించి పనిచేస్తోంది. ఇప్పటికే ఆరెస్సెస్ ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో ఎలా సైలెంట్ గా ప్రచారం చేస్తుందో అలా తెలంగాణలోనూ కార్యచరణ ప్రారంభించింది. పోలింగ్ బూత్‌స్థాయిలో, మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో , రాష్ట్ర స్థాయిలో ప్రచార కార్యక్రమాలను ప్లాన్ చేసుకుంటున్నారు. దేశ విభజన సమయంలో చోటు చేసుకున్న మారణకాండపై ప్రచారం, దేశ విభజన గాయాలకు చెందిన ఫోటోలు, ఫీల్మ్‌లను, నాటి వార్తా పత్రికల ప్రతులను ప్రదర్శన చేయడం కూడా వీరి లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా సోషల్ మీడియా మేనేజ్‌మెంట్ బాగా ఉపయోగిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలనాటికి ప్రతి పల్లెలో జాతీయవాదాన్ని తట్టిలేపుతూ యువతను సంఘటితం చేసేలా బీజేపీ ఎ÷-లాన్ చేసిందని అంటున్నారు. ఇది వర్కవుట్ అయితే సైలెంట్ ఓట్ల సునామీ ఉంటుందని బీజేపీ వర్గాలు నమ్మకంతో ఉన్నాయి. జమిలి ఎన్నికల గురించి పలవరిస్తున్న బిజెపి దీనిని త్వరగా ముందుకు తీసుకుని వెళ్లేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది.

# ఎన్నాళ్లీ ఉచిత భూ పందేరాలు!

రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న భూ పందేరాలు సామాన్యులకు సంకటంగా మారుతున్నాయి. పేరుకు పరిశ్రమల యాజమాన్యాలకు కట్టబెడుతున్నా..తదుపరి కాలంలో ఇవి వ్యాపారానికి మార్చుకుంటున్నారు. ప్రజాప్రయోజనాలు పక్కకు పోతున్న తీరును పట్టించుకోవడం లేదు. ఇటీవల హైదరాబాద్ కంచెగచ్చిబౌలి లో 400 ఎకరాల భూ వివాదం ఈ కోవలోనిదే. గతంలో ఈ భూమిని ఓ పారిశ్రామిక వేత్తకు అప్పగించారు. దానిని కోర్టు ద్వారా తిరిగి స్వాధీనం చేసుకున్నారు. కానీ కాంగ్రెస్ ఇక్కడ చిత్తశద్ధి ప్రదర్శించకుండా మళ్లీ అమ్మకానికి సిద్దపడింది. ఈ క్రమంలో సుప్రీం కోర్టు జోక్యం చేసుకోవడంతో సమస్య తీవ్రత తెలిసింది. ప్రభుత్వాలు తమ అవసరాలు లేదా ఉచిత పథకాల కోసం ఇష్టారీతిన భూములను కట్టబెడుతున్నారు. ప్రపంచాలు తిరుగుతూ రండి పెట్టుబడి పెట్టండి..భూములు ఇస్తాం..విద్యుత్ ఇస్తాం..నీరు ఇస్తాం అని ప్రచారాలు సాగిస్తున్నారు. విశాఖలో గత వైకాపా ప్రభుత్వం అనుసరించిన రీతినే తాజాగా టిడిపి ప్రభుత్వం అనుసరిస్తోంది. ఇప్పటికే రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల్లో కమర్షియల్ కార్యకాలా పాల కారణంగా 15 ఎకరాల వరకు వెనక్కి తీసుకుంటూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే తాజాగా టిసిఎస్‌కు భూములు కట్టబెట్టడం, అదికూడా అత్యంత చౌకకు అందచేయడం వివాదంగా మారింది. దీనిని విపక్ష వైకాపా కూడా వ్యతిరేకించింది. రాష్ట్ర ఆర్థిక రాజధానిగా పేరొందిన విశాఖ నగరంలోని రుషికొండ ప్రాంతంలో ఎకరం కేవలం 99 పైసల చొప్పున టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ టిసిఎస్‌కు 21.16 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం అప్పనంగా అప్పగించడం దారుణం. 99 పైసలకు ఎకరా ఎలా అప్పగిస్తారన్నదే సమస్య. రుషికొండలో భూమి విలువ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ రేట్ల ప్రకారం ఒక చదరపు గజం రూ.30 వేలు ప్రాతిపదికగా తీసుకున్నా ఒక ఎకరం సుమారు రూ.15 కోట్లు. అంటే, టిసిఎస్‌కు ఇచ్చిన 21.16 ఎకరాల భూమి సుమారు రూ.320 కోట్లకు మించి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం 2012లో జారీ చేసిన జిఒఎంఎస్ 571 ప్రకారం ప్రభుత్వ భూములను ప్రైవేట్ సంస్థలకు ఇవ్వరాదు. 2జి స్పెక్ట్రమ్ కేసులో, ఇతర కేసుల్లో ప్రభుత్వ భూముల వంటి ప్రకృతి వనరుల విషయంలో ప్రభుత్వం ప్రజల ట్రస్టీగా మాత్రమే వ్యవహరించాలని, ఆ భూములను ప్రజా ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్ సంస్థలకు మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వకూడదని సుప్రీంకోర్టు స్పష్టంగా ఆదేశాలిచ్చిన విషయం అందరికీ తెలిసిందే! కనుక రాష్ట్ర ప్రభుత్వ విధానాలనేగాక సుప్రీంకోర్టు ఉత్తర్వులను కూడా టిడిపి కూటమి సర్కారు ఉల్లంఘించినట్లే. ఒక్క 2024 ఏడాదిలో టిసిఎస్ రూ.62,165 కోట్ల లాభం గడించగా అటువంటి కంపెనీకి 99 పైసల లీజుకు విలువైన ప్రభుత్వ భూమిని ముట్టజెప్పడం హాస్యాస్పదం. నిజానికి భూములను ప్రైవేట్ సంస్థలే కొనుగోలు చేయించేలా చూడాలి. 99 పైసలకు ఇవ్వడమన్నది ఎక్కడి విధానమో చంద్రబాబు కూటమి ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. నయా ఉదారవాద విధానాల్లో ముఖ్యాంశమైన ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం అమలుకు ఇది తాజా ఉదాహరణ. ఈ నిర్ణయం ప్రజా ప్రయోజనాలకు విరుద్ధమన్న మేధావుల విమర్శలు పట్టించుకోవడం లేదు. ఇంత చౌకగా ఊమిని కట్టబెట్టడం, అదీ టిసిఎస్ లాంటి సంస్థకు కట్టబెట్టడం అసవరమా అన్నది ఆలోచనచేయాలి. ఆ భూ పందేరాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం రద్దు చేయడం అవసరం. ఆ ప్రాంతంలో టిసిఎస్ కంపెనీ ఒక ఐటి పరిశ్రమను పెట్టి 12 వేల ఉద్యోగాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం గొప్పగా చెబుతోంది కానీ గతంలో చాలా కంపెనీల యజమాన్యాలు పెట్టుబడులు పెడతామని, ఉద్యోగాలు ఇస్తామని హామీనిచ్చి చౌకగా ప్రభుత్వ భూములు తీసుకున్నారేతప్ప యువతకు ఉద్యోగాలు కల్పించలేదు. భూములు ప్రైవేటు కంపెనీల ఆధీనంలోనే ఉండడమేగాక వాటిని బ్యాంకుల్లో కుదువబెట్టి భారీగా రుణాలు తీసుకుని, ఆ తరవాత వాటినీ ఎగ్గొట్టిన ఉదంతాలెన్నో ఉన్నాయి. అనంతపురం లేపాక్షి మొదలు ఒంగోలు వాన్‌పిక్ శ్రీకాకుళం జిల్లా థర్మల్ కేంద్రాల వరకూ వేల ఎకరాల భూములు కార్పొరేట్ కంపెనీల కబంధ హస్తాల్లో చిక్కుకున్న విషయం చంద్రబాబుకు తెలియందికాదు. డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ కూడా ఇలాంటి పందేరాలు చూస్తూ ఉండడం సరికాదు. వందలు, వేల ఎకరాలను సంపన్నులకు కట్టబెట్టే ప్రభుత్వ పెద్దలు ఒక్క సెంటు- జాగా కూడా పేదలకు ఇవ్వరు. పేదల ఇళ్లకు మాత్రం మీనమేషాలు లెక్కబెడతారు. పడావు భూముల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూల్చి అరెస్టు చేయమని, లాఠీలకు పని చెప్పమనీ పోలీసులను పురమాయిస్తారు. ప్రజల సొత్తును, ప్రకృతి సంపదను అధికారంలో వున్నవారు తమ అనుయాయులకు కట్టబెట్టే ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం దాదాపు గత నాలుగు దశాబ్దాలుగా అమలవుతోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, వైఎస్ హయాంలో ఇలాంటి పందేరాలు సాగాయి. ఇప్పుడు చంద్రబాబు మరోమారు తన గారడీ ప్రదర్శిస్తున్నారు. రేవంత్ సరకార్ తెలంగాణ కూడా ఫార్మాపేరుతో ఇలాగే వ్యవహరిస్తోంది. అలాగే గత కెసిఆర్ ప్రభుత్వం కూడా ఇదే పెడధోరణిని సాగించింది. ఇప్పుడేమో భూముల పందేరంపై నంగనాచిలా కొట్లాట చేస్తోంది. భూములను కట్టబెట్టడంలో అంతా ఒకే తాను ముక్కలన్నది ప్రజలు గ్రహించాలి. ఇకపోతే ఉమ్మడి ఎపిలో 2006 నుండి 2011 మధ్య 88,492 ఎకరాల భూమిని వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రభుత్వం 1,027 వివిధ కంపెనీలకు కట్టబెట్టింది. తద్వారా రాష్ట్ర ఖజానా అక్షరాలా లక్ష కోట్ల రూపాయల ఆదాయాన్ని కోల్పోయిందని కాగ్ తేల్చింది. ఈ విధానాలను దేశంలోకి తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ కాగా ప్రస్తుతం ఓడరేవుల మొదలు విమానాశ్రయాలను సైతం అదానీ, అంబానీలకు కట్టబెడుతున్న బిజెపి కేంద్ర ప్రభుత్వ తీరు చూస్తూనే ఉన్నాం. గంగవరం పోర్టు కోసం పోరాటం చేసి భూములు అప్పగించిన వారు ఇప్పుడు నిరాశ్రయులయ్యారు. కానీ ఆ భూములను, పోర్టును ఆదానీ ఎగురేసుకు పోయారు. కారుచౌకగా భూములు అప్పగించడం, అనుచితమైన రాయితీలివ్వడం, చట్టాలను సడలించే విధానాలతో వచ్చే పెట్టుబడులు రాష్ట్రానికిగానీ, ప్రజలకుగానీ దీర్ఘకాలికమైన ప్రయోజనాలు కలిగించిన దాఖలాలు లేవు. టిసిఎస్ విశాఖలో 12 వేల ఉద్యోగాలు కల్పిస్తామన్నా ప్రస్తుతం అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఇతర ఐటి కంపెనీలతో పాటు- ఉద్యోగుల సంఖ్య తగ్గించే దిశలో ఆ కంపెనీ కూడా ఉంది. ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం టిసిఎస్ విషయంలో తన నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి. రుషికొండలోని ప్రభుత్వ భూమిని మార్కెట్ ధరకు కేటాయించి, ఆదాయాన్ని రాబట్టుకోవాలి.



## అమిర్ డ్రీమ్ ప్రాజెక్ట్..మహాభారతం

### త్వరలోనే పట్టాలకెక్కిస్తానన్న నటుడు

'మహాభారతం' రూపొందించడం తన కల అని స్టార్ హీరో ఆమిర్ ఖాన్ అన్నారు. తనకు ఉన్న పెద్ద ఆశయాల్లో అది కూడా ఒకటని తెలిపారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దీని గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. భారతీయ ఇతిహాసానికి తాను ప్రాణం పోయాలనుకుంటు-న్నట్లు- వెల్లడించారు. రామాయణ,మహాభార పురాణ ఇతిహాసాలకు ప్రజల్లో ఆదరణ ఎప్పుడూ ఉంటుంది. అఇతే ప్రజల్లో నాటుకున్న భావాలకు భిన్నంగా సినిమాలు తీస్తే బొక్కబోర్లా కొడతారు. ఆదిపురుష్ అందుకే ఫ్లాప్ అయ్యింది. చారిత్రక ఛావా విజయం కూడా మనం గమనించవచ్చు. ఇక ఇప్పటికే బాలీవుడ్‌లో భారీ స్థాయిలో 'రామాయణ' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ ప్రతిష్మాత్మకంగా రామాయణాన్ని తెరకెక్కించనున్నారు. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగంను విడుదల చేయనున్నారు. ఇప్పుడు 'మహాభారతం' కూడా రానుందని చెప్పడంతో ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది.

ఈ క్రమంలో మహా భారతం'ను నేటితరానికి అందించాలనేది నా కల అని అమిర్ ఖాన్ అన్నారు. ఈ ఏడాది దీని పనులు ప్రారంభించానుకుంటున్నట్లు వెల్లడించారు. దీని రైటింగ్‌కు కొన్ని సంవత్సరాలు పడుతుంది. ఒకే సినిమాలో దీన్ని చూపించలేం. అందుకే సిరీస్‌లుగా దీన్ని అందించాలని నిర్ణయించుకున్నాను. భారీస్థాయిలో ఈ ప్రాజెక్ట్ రానుంది. ఇండస్ట్రీలోని ఎంతోమంది దర్శకులు దీనిలో వర్క్ చేయనున్నారు. స్టోరీ రాసుకున్న తర్వాత పాత్రలకు ఎవరు సరిపోతారో చూసుకొని నటీనటులను ఎంపిక చేస్తాం. నేను నటిస్తానా లేదా అనేది ఇప్పుడే చెప్పలేనని కూడా తెలిపారు.ఇక గతంలోనూ ఆమిర్ ఈ ప్రాజెక్ట్ గురించి మాట్లాడారు. దీని విషయంలో బాధ్యతతోపాటు- భయం కూడా ఉందన్నారు. ఎలాంటి తప్పు లేకుండా భారీస్థాయిలో దీనిని రూపొందించాలనుకుంటున్నా. భారతీయులుగా ఈ కథ మన రక్తంలోనే ఉంది.

# విశాఖ చుట్టూ భూములపై కన్ను

## అధికార పార్టీ నేతలే అసలు గద్దలు

వైకాపాను అదేపనిగా నిగ్గదీసి, విమర్శించిన అధికార కూటమి ఇప్పుడు విశాఖను అప్పనంగా మింగాలని చూస్తోంది. భోగాపురం ఎయిర్‌పోర్టుతో పాటు, ఐటి బూచి చూపి చుట్టుపక్కల భూములను కాజేయాలని అధికార టిడిపి నేతలు చూస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. విశాఖ జిల్లాలో 'ల్యాండ్ పూలింగ్' పక్రియ మళ్లీ మొదలైంది. భీమిలి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఆనందపురం మండలం రామవరం, గంగసాబి అగ్రహారంలలో రూ.వేల కోట్ల విలువైన 245 ఎకరాలను కాజేసేందుకు టిడిపి కీలక ప్రజాప్రతినిధి స్కెచ్ సిద్ధం చేశారు. ఈ భూములను తన అనుయాయులైన పారిశ్రామికవేత్తలకు కట్టబెట్టి ఆర్థిక లబ్ధి పొందాలని చూస్తున్నారు. తన వ్యూహం పక్కాగా పారేందుకు విశాఖ అర్బన్ మెట్రోపాలిటన్ రీజియన్ అథారిటీ వీఎంఆర్‌డిఎని తెరపైకి తెచ్చి నేరుగా రంగంలోకి దిగారు. 2014-2019 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం అమరావతిపై అధిక కేంద్రీకరణ చేయడంతో ఈ పనులు ఆగిపోయాయి. ఆ తర్వాత ప్రభుత్వం మారడంతో ఈ పక్రియ ముందుకు సాగలేదు. నేడు టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో భూసమీకరణ మళ్లీ ప్రారంభమైంది. ఈ నియోజకవర్గానికి చెందిన కీలక ప్రజాప్రతినిధి గతంలో ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించిన రైతులతో నేరుగా చర్చలు జరుపుతున్నారు. వీఎంఆర్‌డిఎ అధికారులూ వచ్చారని, గతంలో చెప్పిన విధంగా ఎ÷-లాట్లు- ఇస్తామని చెబుతున్నారని రైతులు తెలిపారు. తొమ్మిదేళ్ల క్రితం అప్పటి టిడిపి ప్రభుత్వం ఈ గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ పక్రియ ప్రారంభించింది. 2016 అక్టోబర్ 14న జిఒ నంబర్ 290ని తీసుకొచ్చింది. భూములను ప్లాట్లుగా మార్చి రైతులకు ఎకరాకు 900 గజాలు వీఎంఆర్‌డిఎ ద్వారా అభివృద్ధి చేసి ఇస్తామని ప్రకటించింది. అనందపుర మండలంలోని గంగసాని అగ్రహారం సర్వే 1, 2 నెంబరులో 135 ఎకరాలు, రామవరం సర్వే నెంబరు 121లో 110 ఎకరాలు చొప్పున సమీకరించేందుకు సిద్ధమైంది. ఈ భూములు 170 మంది రైతుల సాగులో ఉన్నాయి. శొంఠ్యాం గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో, కనమాం-గోరంట మధ్య రోడ్డుకు అనుకొని ఉన్న ఈ ప్రాంతంలో ఎకరా భూమి కోట్ల రూపాయల్లో ఉంది. అప్పట్లో రాజకీయ దళారులు రంగ ప్రవేశం చేసి ఈ భూములకు ఎకరాకు రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకూ కొందరి రైతులకు అడ్వాన్స్‌లు ఇచ్చారు. జీడి, మామిడి తోటలు ఉన్న ఈ భూములను చదును చేసినా ప్లాట్లు వేసే పక్రియ ప్రారంభం కాలేదు. అప్పట్లో భూసమీకరణకు అంగీకరించినందున మరో ఆరు నెలల్లో రైతులకు ఎకరాకు 900 గజాల చొప్పున ఎ÷-లాట్లు- ఇస్తామని, ఈ ప్రాంత అభివృద్ధికి తోడ్పడేలా వీఎంఆర్‌డిఎ చర్యలు తీసుకుంటు-ందని



ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెబుతున్నారు. మాదాపూర్, గచ్చిబౌలి తరహాలో ఇక్కడికి ఐటి కంపెనీలు రాబోతున్నాయని ఊదరగొడుతున్నారు. గతంలో టిడిపి ఆధ్వర్యంలో ఎంవిపి కాలనీ లే అవుట్, మిథిలాపురి కాలనీ లే అవుట్లు- రూపుదిద్దుకున్నాయని, ఇదే తరహాలో గంగసాని అగ్రహారం, రామవరం అభివృద్ధి చెందనున్నాయని ఈ నెల పదిన ఈ గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వీఎంఆర్‌డిఎ కమిషనర్ కెఎస్‌విశ్వనాథన్, చైర్మన్ ప్రణవ్ గోపాల్ రైతులకు చెప్పుకొచ్చారు. ల్యాండ్ పూలింగ్ కింద తీసుకోనున్న భూముల్లో ఎమ్మెల్యే గంటా భూమి పూజ చేశారు. దీనిలో వీఎంఆర్‌డి అధికారులు కూడా పాల్గొన్నారు. మొత్తానికి మళ్లీ భూముల కాజేతకు రంగం సిద్ధం అయ్యిందన్న ప్రచారం సాగుతోంది.

## ప్రజల గుండెల్లో ఇంద్రారెడ్డి కుటుంబం

# చిరస్థాయిగా నిలిచిపోతుంది...!

**బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి...!**

**ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా వారికీ నివాళులు..!**

క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి: చేవెళ్ల ప్రాంత ప్రజల గుండెల్లో ఇంద్రారెడ్డి కుటుంబం చిరస్థాయిగా నిలిచి పోతుందని బీఆర్ఎస్ పార్టీ నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం ఇంద్రారెడ్డి 25వ వర్ధంతి సందర్భంగా చేవెళ్ల మండల కేంద్రంలోని ఇంద్రారెడ్డి విగ్రహానికి వారి సతీమణి మాజీ మంత్రివర్యులు,మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి,వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మెతుకు ఆనంద్ తో కలిసి నవాబ్ పేట్ మండల అధ్యక్షులు దయాకర్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంద్రారెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేదల అభివృద్ధికి కృషి చేశారన్నారు. అదే విధంగా వారి కుటుంబం కూడా ఇంద్రారెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ ఆయన అశయ సాధనలో ముందుకెళ్తునరని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవాబ్ పేట్ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సొసైటీ ఇసుక ర్యాంప్ లో ఆదివాసీలకు ఉపాధి కల్పించాలి

**ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప. రాజు**



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 22 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని ఇటీవల మంజూరైన సొసైటీ ఇసుక ర్యాంప్ ల్లో ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించాలని ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్ ఇరప.రాజు డిమాండ్ చేశారు. ఇందులో బాగంగా మంగళవారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేశారు. 5వ షెడ్యూల్లో పీసా చట్టం ఉల్లంఘన అవుతుందని ఇందుకు బాధ్యులు అధికారులు పాలకులు అని విమర్శించారు. సొసైటిల పేరిట మంజూరైన ఇసుక ర్యాంపుల్లో అధికార పార్టీ నాయకులకు ఏం పని అని నిలదీశారు. దీనికి భద్రాచలం ఐటిడిఏ పీఓ, భద్రాద్రి జిల్లా కలెక్టర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పీసా చట్టాలను అతిక్రమించి ర్యాంపులు తెచ్చుకుందే కాకుండా వాటిని సిక్రెట్గా మొదలు పెట్టడం ఏంటని ప్రశ్నించారు. ఈ విషయమై భద్రాచలం ఎమ్మెల్యే స్పందించాలన్నారు. లేని యెడల స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాడానికి ఆదివాసీ సమాజం సిద్దంగా ఉందన్నారు. ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఆదివాసీల పొట్టకొట్టే వారి పక్షాన మాట్లాడడం ఏంటని ప్రశ్నించారు. నిజంగా ఎమ్మెల్యేకు ఆదివాసీ ప్రజల ఉపాధికి అభివృద్ధి మీద ధ్యాస ఉంటే సోమవారం భద్రాచలం కేంద్రంగా ఇసుక రైజింగ్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారని జరుగుతున్న ప్రచారానికి సమాధానం చెప్పాలన్నారు. ఆదివాసీ చట్టాల ఉల్లంఘన యథేచ్ఛగా జరుగుతుంటే ఆదివాసీ ఎమ్మెల్యే అయ్యి ఉండి ఏం చేస్తున్నారని మండి పడ్డారు. ఇప్పటికైనా సొసైటీ ఇసుక ర్యాంప్ గుట్టు విప్పి, ఆదివాసీ ప్రజలకు ఉపాధి కల్పించకపోతే బుధవారం చర్ల వచ్చే ఎమ్మెల్యే,జిల్లా అధికారులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల పరిరక్షణ వేదిక రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ కాలేజ్ టాపర్ గా - మహమ్మద్ అసద్ షరీఫ్



**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీ కాలేజీ టాపర్ గా నారాయణపూర్ గ్రామానికి చెందిన ఎండీ నహీమా షరీఫ్ కుమారుడు మహమ్మద్ అసద్ షరీఫ్ కు ఎంపీసీ గ్రూప్ 470మార్కులకు గాను 447మార్కులు మంచి మార్కులు సాధించడం జరిగింది. నిరుపేద కుటుంబ కష్టాలు అదిగమించి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో టాపర్ నిలిచ్చినందున అభినందనలు తెలియజేసిన తల్లిదండ్రులు, కాలేజ్ లెక్చరర్స్ అభినందనలు తెలియజేశారు.




శంషాబాద్ లో జరుగుతున్న ఏఐటిసి నాల్గవ రాష్ట్ర మహాసభలకు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం హాజరై ఆయన ప్రసంగించారు అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి రంగారెడ్డి జిల్లా నాయకులు పర్వతాలు, అన్నపు ప్రభు, గిరి తదితరులు పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ శంషాబాద్

## సత్తా చాటిన కస్తూరిబా బాలికలు

**మద్దూర్ ప్రతినిధి, ఏప్రిల్ 22 (క్రైమ్ మిర్రర్):** నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని కస్తూరిబా ఇంటర్ విద్యార్థులు ప్రవేట్ కళాశాల





కంటే ముందుగా ప్రతిభ కనబరిచారు. మొదటి సంవత్సరం ఎంపీసీ 470 మార్కులకు 450 మార్కులు సాధించిన విద్యార్థిని రామేశ్వరి, బైపిసి విద్యార్థి నందిని 440 మార్కులకు 429 మార్కులు సాధించింది. వీరిని కేజీబీవీ ప్రిన్సిపాల్ గౌరమ్మ అభినందించారు నారాయణపేట జిల్లాలో కస్తూర్బా పెదిలిపాడు కళాశాలకు గౌరవం తీసుకొచ్చారని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

## నకిలీ పోలీసుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్పీ నరసింహ



కోదాడ ఏప్రిల్ 22 (క్రైమ్ మిర్రర్): కోదాడ :సాధారణ దుస్తువుల్లో ఉండి పోలీసు పేరు చెప్పి వాహనాలు తనిఖీ చేస్తూ డబ్బులు అడిగితే పిర్యాదు చేయాలి. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.పోలీసులు యూనిఫాంలో ఉండి వాహన తనిఖీలు నిర్వహిస్తారు. - సివిల్ డ్రెస్ లో పోలీసులమంటూ వాహనాలు ఆపే ప్రయత్నం చేసిన, తనిఖీలు చేసిన ఇలాంటి వారి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.సాధారణ దుస్తులు ధరించి పోలీసుల పేరు చెప్పి ఎవరైనా వాహనాలు తనిఖీలు చేస్తూ డబ్బులు వసూలు చేసినట్లయితే వెంటనే పోలీస్ స్టేషన్ నందు పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ గారు అన్నారు. పోలీసు సిబ్బంది ఎవరు కూడా సివిల్ డ్రెస్ లో వాహనాలు తనిఖీ చేయరు అన్నారు, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడు కాకి యూనిఫామ్ ధరించి వాహనాలు తనిఖీలు చేస్తారని తెలిపారు. సాధారణ డ్రెస్సులో పోలీసులు అంటూ వాహన తనిఖీలు నిర్వహించిన, డబ్బులు, విలువైన వస్తువులు అడిగితే వారు పోలీసులు కాదనే విషయాన్ని గ్రహించి, వెంటనే ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సివిల్ డ్రెస్ లో ఉన్న వారూ వాహనాలను ఆపిన తనిఖీ నిర్వహించిన అప్రమత్తంగా ఉండాలని వెంటనే వారు మోసగాళ్లని తెలుసుకొని ఫిర్యాదు చేయాలని సూచించారు. పోలీసులు ఎల్లప్పుడూ యూనిఫామ్ ధరించి రోడ్డుపై వాహన తనిఖీలు నిర్వహిస్తుంటారని వారికి సహకరించాలని సూచించారు.

## ముట్ పూర్ అంగన్వాడి కేంద్రం లో ఘనంగా పోషణ కార్యక్రమం,,



**క్రైమ్ మిర్రర్ కొందుర్గు:** ముట్ పూర్ అంగన్వాడి కేంద్రం లో మంగళ వారం రోజు ఘనంగా పోషణ కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు సమతుల పౌష్టికాహారం తీసుకోవాలీ అని సూపర్వైజర్ జోష్నా అన్నారు. ముట్ పూర్ పోషణ పక్షంలో ఈ రోజు చివరి సందర్భంగా సూపర్వైజర్ జోష్నా మాట్లాడుతూ. పిల్లలు, తల్లులు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు సమతుల పౌష్టికాహారం తీసుకోవాలని కోరారు. 3 నుంచి 5 సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రమునకు పంపించాలని, పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య, యూకేజీ ,ఎల్కేజీ పాఠాలు నేర్పిస్తారని . పిల్లలను తప్పనిసరిగా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని తల్లులకు సూచించారు. 5 సం నిండిన విద్యార్థులకు గ్రాడ్యుయేట్ కార్డులు అందించారు ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్ అనురాధ తో పాటు పలు గ్రామాల టీచర్లు పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## తంబూరి దయాకర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఖండించిన మేడా విజయ్ కుమార్

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజకీయ అరేంగేట్రం నుండి తనకు చేదోడు వాదోడుగా వుంటూ అనతి కాలంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తలలో నాలుకగా మారిన పొంగులేటి క్యాంపు ఆఫీస్ ఇంచార్జ్ తంబూరి దయాకర్ రెడ్డి పై నేలకొండపల్లి మండలానికి చెందిన బిఆర్ యస్ నాయకుడు చేసిన వ్యాఖ్యలను నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడా విజయ్ కుమార్ తీవ్రంగా ఖండించారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అందరితో కలివిడిగా మెలుగుతూ తన దగ్గరకు వచ్చిన ప్రజలకు చేతనైన సహాయం చేస్తాడనే మంచి పేరు సంపాదించుకున్న ఆఫీస్ ఇంచార్జ్ దయాకర్ రెడ్డి. కార్యకర్తలు అర్ధరాత్రి ఫోన్ చేసిన స్పందించే మనిషిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని మేడా అన్నారు ఇలానే అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అభిమానులు చూస్తూ ఊరుకోరని మేడా అన్నారు.




# బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ఎల్ఓసి అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 22(క్రైమ్ మిర్రర్): మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో సంస్థాన్ నారాయణపూర్ మండల కోతులాపురం గ్రామానికి చెందిన కురుమిద్ద ప్రవీణ్ కుమార్ రెండు లక్షల రూపాయల ఎల్ఓసి చెక్కును వైద్య ఖర్చుల సహాయార్థం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి అనేక సాంఘిక సామాజిక పథకాలను అందిస్తూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు సిసి రోడ్లు సన్న బియ్యం పంపిణీ లాంటి సంక్షేమ పథకాలు పేదల అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరంటోత్ శ్రీనివాస్ నాయక్,డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ ,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కురుమిద్ద గోపాల్, కోతులాపురం గ్రామ శాఖ అధ్యక్షులు పొట్ట వెంకటేశం గౌడ్,అల్లం దేవి చెరువు గ్రామశాఖ అధ్యక్షులు బాత్క



శేఖర్,మాజీ వార్డు సభ్యులు కొత్త కొమురయ్య,కురుమిద్ద సుధాకర్,గడ్డం రాములు, దవుల ఎల్లయ్య,దవుల వెంకటయ్య,చిరగొని మహేష్, చిరగోని రమేష్,చిరుగోని కిరణ్,చిరగోని మధు, పాలెం అనిత,అబ్దుల్ షమీమా బేగం, కురుమిద్దె మంగమ్మ,గడ్డం యాదగిరి,ఈదులకంటి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా ధీరావత్ తావుర్యా నాయక్ నియామకం



**ఆలేరు, ఏప్రిల్ 22(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు నియోజకవర్గానికి చెందిన ధీరావత్ తావుర్యా నాయక్ బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా గా నియమిస్తున్నట్లు గా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డా.కళ్యాణ్ నాయక్ తెలిపారు.ఈ సందర్భంగా బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యాలయం నుండి బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ రవి నాయక్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు . రాష్ట్ర ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గా నియమితులైన ధీరావత్ తవుర్యా నాయక్ ని పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మైలర్ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయడం నా లక్ష్యం

### కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో అభివృద్ధిపై పూర్తి దృష్టిసారించిన కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి, మంగళవారం రోజున ఆదర్శ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ప్రజల నుంచి వచ్చిన పలు విజ్ఞప్తులను స్వీకరించి, వాటిపై స్పందించారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తయ్యేలా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన కోసం నేను కట్టుబడి ఉన్నాను. సీసీ రోడ్లు, బస్తీ దవాఖానకు ప్రహరీ గోడ, శౌచాలయాల నిర్మాణం, మహిళా సంఘాల కమిటీ హాల్ లాంటి పనులు త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉంది," అని తెలిపారు. అధికారులకు తగిన ఆదేశాలు ఇచ్చి పనులు త్వరగా ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు.ఈ పర్యటనలో భాగంగా శ్రీనివాస్ రెడ్డి సమస్యాత్మక ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి, అక్కడి పరిస్థితులపై అధికారులతో చర్చించారు. వెంటనే నిర్ణయాలు తీసుకుని తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టిన కార్పొరేటర్ చర్యలు స్థానికుల్లో విశ్వాసం నూరించాయి. ఇది రాజకీయం కాదు ప్రజా ప్రతినిధిగా నా బాధ్యతగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అసిస్టెంట్ ఇంజినీర్ నరసింహమూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ హరీష్, సురేష్, రవి, ఏర్వ కుమారస్వామి, సంగిశెట్టి లక్ష్మణ్, గుర్రం తిరుపతమ్మ, ఎంగాలి పారిజాతం, లక్ష్మి, వెంకటేష్, ఎల్వీ రెడ్డి కృష్ణారెడ్డి, తలారి చిన్న, పాండు అనిల్, శంకర్ రెడ్డి, శేఖర్, జోష్వా, దశ బాలరాజ్, అద్దెట్ల నరేష్, దోర్నాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజేంద్రనగర్ లో అక్రమ నిర్మాణాలపై జి హెచ్ ఎం సి ఉక్కుపాదం

### ఇంద్రా గాంధీ సొసైటీలో 5 షెడ్ల కూల్చివేత - భారీ పోలీసు బందోబస్తు





**గండిపేట్ :(క్రైమ్ మిర్రర్):** మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని కటేధన్ ప్రాంతంలో అక్రమంగా నిర్మించిన షెడ్‌లపై గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కఠిన చర్యలు తీసుకున్నారు. మున్సిపల్ పరిమితుల పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండానే నిర్మించిన ఈ షెడ్లను అధికారులు కూల్చివేశారు. ఈరోజు ఉదయం 7 గంటల నుండి జి హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు చర్యలు ప్రారంభించి, సర్వే నంబర్లు 168 నుండి 178 మధ్యలో ఉన్న ప్రాంతాల్లో నిర్మించిన 5 అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ ఆపరేషన్‌లో మూడు భారీ జేసీబీ యంత్రాలు వినియోగించబడ్డాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండేందుకు భారీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. జి హెచ్ఎం సి రాజేంద్రనగర్ సర్కిల్ కమిషనర్ రవికుమార్ ఆదేశాల మేరకు, టౌన్ ప్లానింగ్ అధికారులు ఎ సి పి శ్రీధర్ పర్యవేక్షణలో ఈ కూల్చివేతలు నిర్వహించారు. ఇంద్రాగాంధీ సొసైటీ ప్రాంతంలో సాగిన ఈ చర్యలతో అక్కడి నివాసితులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. టౌన్ ప్లానింగ్ శాఖ అధికారులు మాట్లాడుతూ మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుంది. ప్రజలు చట్టానికి లోబడే చర్యలు తీసుకోవాలి అని హెచ్చరించారు. జి హెచ్ ఎం సి ఇటువంటి చర్యలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు స్పష్టం చేశారు.......

# శంకర్ పల్లి చైతన్య కళాశాల విద్యార్థుల ప్రభంజనం


వై అభిలాష్ రెడ్డి 986/1000


పి శిరీష 967/1000


పావని సీఈసీ 950/1000


సిహెచ్ నరేష్ ఎంపీసీ 464/470

క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :నేడు ప్రకటించిన ఇంటర్మీడియట్ ఫలితాలలో స్థానిక శంకర్పల్లిలోని చైతన్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అద్భుతమైన ఫలితాలను సాధించినారు మొదటి సమ్మసారం

- ఏం పి సి లో సి హెచ్, నరేష్ 464 / 470
- బైపిసి శ్రీ దివ్య, 435 / 440
- ఎం ఈ సి లో మధుప్రియ 489 / 500
- సి ఈ సి లో రాధిక. 493 / 500
- పి అనిత 493 / 500 మార్కు సాధించినారు.

- రెండవ సమస్సారము
- ఎంపీసీ లో అభిలాష్ రెడ్డి 986 / 1000
- బైపిసి లో పి,శిరీష, 967/ 1000

సి ఈ సి లో డి.పావని 950 / 1000 మార్కులు సాధించినారు. ఈ అద్భుతమైన ప్రతిభను కనబరిచిన కళాశాల విద్యార్థిని విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ యాదగిరి రెడ్డి మరియు కళాశాల అధ్యాపక బృందం అభినందించినారు


శ్రీ దివ్య బైపీసీ 435/440


అనిత సీఈసీ 493/500


రాధిక 493/500


మధుప్రియ ఏం ఈ సి 489/500

## మణికొండలోని సెక్రటేరియట్ కాలనీలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ





గండిపేట్(క్రైం మిర్రర్): గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగా మంగళవారం సెక్రటేరియట్ కాలనీలో పర్యటించి ప్రజల నుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ గత కొంత కాలంగా ఎల్‌టి విద్యుత్ వైర్లు చేతికందే విధంగా వెలాడడం వల్ల ప్రాణనష్టం జరిగే ఆస్కారం ఎంతైనా ఉందన్నారు. అందుకు ప్రత్యేక్షంగా ఊర పిచ్చుకలు రోజూ చనిపోతున్నాయన్నారు. ప్రజలకు సైతం ఎంతో ప్రమాదం పొంచి ఉందన్నారు. వీధి దీపాలు కూడా వెలగడం లేదని, విద్యుత్ శక్తి సరఫరా అవకతవకల కారణంగా విలువైన పరికరాలు కూడా దెబ్బ తింటున్నాయన్నారు. వీధి మొత్తంగా అనవసరమైన కేబుల్ వైర్లులు ఉన్నాయని తెలిపారు. అధికారులకు ఫిర్యాదులు చేసిన ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పక్కన పెట్టి ఆర్‌సీసీ రోడ్డు వేసేటప్పుడు డ్రై నేజీ లైన్లు క్రిందికి రోడ్డుమో పైకి వేయడం వల్ల వాహనాదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీధులన్ని చెత్తచెదారాలు, వ్యర్థాలతో నిండిపోతున్నాయన్నారు. తూతూ మంత్రంగా చెత్తను శుభ్రపరుస్తున్న అపరిశు భ్రంగా ఉంటుందన్నారు. ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉందని వెల్లడిస్తున్నారన్నారు. అధికారులు ఈ సమస్యలపై వెంటనే స్పందించి తక్షణ పరిష్కార చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కుంబగళ్ల ధనరాజ్, ప్రధాన కార్యదర్శి గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, బుద్దోలు బాబు, గోరుకంటి విఠల్, సుమనలిని, కోడిచెర్ల దేవేందర్, శ్రీనివాస్‌చారి, బిట్లుగా రాజు తదితరులున్నారు.

## వట్టినాగులపల్లి గ్రామ ప్రజలకు అండగా ఉంటా

### రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

గండిపేట్(క్రైం మిర్రర్): వట్టినాగులపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చోరవ తీసుకోవడం జరుగుతుందని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. వట్టినాగులపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిస్పాల్‌సింగ్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్‌ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి గ్రామంలోని సమస్యలను వివరించారు. ముఖ్యంగా మెయిన్ రోడ్డు పనులు స్టార్ చేయాలని, గవర్నమెంట్ స్కూల్‌కి ఐదు ఎకరాల భూమి కేటాయించాలని, 1వ వార్డులో 300 గజాల్లో కమ్యూనిటీహాల్, రోడ్డు విస్తరణ కోల్పోయిన ఇండ్లకు వట్టినాగులపల్లిగ్రామ ప్రజలకు ఇంటింటికి ఒకొక్క ప్లాట్లు అందించాలని కోరారు. ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ స్పందించి తక్షణమే రెండు మూడు రోజుల్లో దానికి సంబంధించిన అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి శేఖర్, బుడాల అరుణ్‌కుమార్‌ముదిరాజ్, మేకల లక్ష్మణ్‌రెడ్డి, తారాసింగ్, కుమారి చంద్రయ్య, రాగం సురేష్‌యాదవ్, ఎరుకల్ మాణిక్యం, సోమైల మల్లేష్‌ముదిరాజ్, మంగలి యాదగిరి, గుర్రంకల నర్సింహ్మముదిరాజ్, బాపన్ సాయి, తివారీ తదితరులు పాల్గొన్నారు.





## ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల విద్యార్థుల విజయ ప్రభంజనం

### ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అజారయ్య

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: తెలంగాణ రాష్ట్రంలో మంగళవారం విడుదలైన మార్చి 2025 విద్యా సంవత్సరం ఇంటర్ ప్రథమ, ద్వితీయ ఫలితాల్లో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు అధిక మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో బి చరణ్ తేజ్ 985, ముద్దం శ్రీజా 982, ఎం సాయి శ్రీ 983, ఎన్ సాత్విక 977, ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో వి నోమిని 986/1000, ఏ ఆమని 957 /1000, సిఈసి ద్వితీయ సంవత్సరం విభాగంలో పి సౌమ్య 935/1000 మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో ఎంపీసీ విభాగంలో యు వైష్ణవి 459/470, బైపీసీ విభాగంలో కే దీపిక 419/440, పసనం అశ్విని 421, సీఈసీ మొదటి సంవత్సరం విభాగంలో పి దీప్తి 450/500 మార్కులను సాధించినట్లు ఆదర్శ పాఠశాల, కళాశాల ప్రిన్సిపల్ అజారయ్య తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అజారయ్య, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు శు భాకాంక్షలు తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో చౌటుప్పల పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘం అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య లు మంగళవారం ప్రారంభించారు. అనంతరం సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ... పిఏసిఎస్ చౌటుప్పల్ ఆధ్వర్యంలో 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. రైతులు తమ ధాన్యాన్ని విధిగా ఆరబెట్టుకోవాలని తాలు, మట్టి పెద్ద లు, రాళ్లు లేకుండా శు భ్రపరచుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైన సందర్భంగా రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే (6) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో 51 మంది రైతుల నుండి 5920 క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లు కు పంపించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్లు పబ్బు శ్రీకాంత్ గౌడ్, బోయ వెంకట్, ఎండి గౌస్ ఖాన్, మాజీ సర్పంచ్ కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సురుగు రాజమ్మ, వరకాంతం జంగారెడ్డి, పన్నాల రాజారెడ్డి, సుర్కంటి మోహన్ రెడ్డి, ఊదరి రమేష్, సురుగు శ్రీనివాస్ గౌడ్, చీమర్ల లింగస్వామి, కుంటి గణేష్, బొమ్మ మైసయ్య , బొమ్మ సాలయ్య, సుర్కంటి సత్తిరెడ్డి, పినింటి శ్రీనివాసరెడ్డి, సుర్కంటి రవీందర్ రెడ్డి, బొమ్మ లింగస్వామి, గట్టు సుధాకర్, ఏ.ఈ.ఓ పి.వెంకటేష్, కార్యదర్శి వై రమేష్, ఇంచార్జ్ లు అనిల్, మంజుల తదితరులు పాల్గొన్నారు.



## నేటి యువ తరానికి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు పట్లోళ్ల ఇంద్రారెడ్డి

### మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ

గండిపేట్(క్రైం మిర్రర్): ఉస్మానియా విద్యార్థి నాయకుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమ నేత, నేటి యువతరానికి ఆదర్శంగా నిలిచిన జననేత పట్లోళ్ల ఇంద్రారెడ్డి అని మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. కిస్మత్‌పూర్, కౌకుంట్ల గ్రామంలో జరిగిన వర్ధంతి కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కుంభగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, బొమ్ముఉపేంద్రనాథ్‌రెడ్డి, ఏర్పుల శ్రీకాంత్, సంఘం శ్రీకాంత్, గోరుకంటి విఠల్, రామసుబ్బారెడ్డి, మల్యాద్రినాయుడు, సుమనళిని, దేవేందర్, షేక్ ఆరిఫ్, రేఖ, మహ్మద్ అక్రమం, మౌనేష్ తదితరులు పాల్గొన్నారు.

## కౌకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించిన బీఆర్ఎస్ నాయకులు



గండిపేట్(క్రైం మిర్రర్): ఇంద్రారెడ్డి సేవలు ఎంతో గొప్పవని వట్టినాగులపల్లి బీఆర్ఎకస్ పార్టీ నాయకులు బ్యాగరి విష్ణువర్ధన్ అన్నారు. కౌకుంట్ల విలేజ్ వద్ద ఇంద్రారెడ్డి సమాధి దగ్గర ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బక్కని సాయి, దారా వెంకేటస్, శ్రీకాంత్‌రెడ్డి, ఎం.రవీందర్, బ్యాగరి విక్రమ్, హనుమాన్‌సింగ్ తదితరులున్నారు.

## మున్సిపల్ అధికారులతో ప్రత్యేక అధికారి సమావేశం



బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) బడంగ్ పేట్ నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటిపై సమీక్ష చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమీషనర్ సరస్వతి, మేనేజర్ నాగేశ్వర్ రావు, మునిసిపల్ డిఈ వెంకన్న, మునిసిపల్ ఇంజనీర్ వినీల్ కుమార్ గౌడ్, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ అరుణ, ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



గండిపేట్(క్రైం మిర్రర్): ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ సహకారంతో రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ ఖానాపూర్ గ్రామంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ క్యాతం అశోక్‌యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్‌లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జీ కస్తూరి నరేందర్, టీపీసీసీ అధికార ప్రతినిధి ముంగి జైపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్నే గండయ్యముదిరాజ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పెద్దపులి కిషన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు పట్టుకోని రాజ్యాంగ ప్రతులతో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. రాజ్యాంగాన్ని రక్షించాలని, అంబేద్కర్ ఆశయాలను సాధించాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేస్‌ముదిరాజ్, మాజీ సర్పంచ్ రామేశ్వరం నర్సింహ్మా, మాజీ కౌన్సిలర్ అమరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తోలుకట్టే కృష్ణ, డైరెక్టర్ మాచర్ల రాజు, ఖానాపూర్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మన్నే నరేందర్, సీనియర్ నాయకులు రామేశ్వరం స్వామిదాస్, పెద్దపులి శంకర్, శ్రీకాంత్‌గౌడ్, పసుల ఉపేందర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారు

గండిపేట్(క్రైం మిర్రర్): స్వర్గీయ మాజీ హోంమంత్రి పట్లోళ్ల ఇంద్రారెడ్డి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉన్నారని నార్సింగి అధ్యక్షులు కె.విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. ఇంద్రారెడ్డి 25వ వర్ధంతిని పురస్కరించుకోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతేకాకుండా బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దర్గా గ్రామంలో కూడా ఇంద్రారెడ్డి వర్ధంతిలో పాల్గొన్నారు. అక్కడి నుంచి నేరుగా చేవెళ్ల కల్వకుంట్ల గ్రామంలో ఇంద్రారెడ్డి సమాధి వద్ద వర్ధంతి కార్యక్రమంలో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విష్ణువర్ధన్ రెడ్డి,నిజాముద్దీన్, గణేష్‌ముదిరాజ్, గణేష్‌రెడ్డి, విష్ణు, వెంకటేష్, నర్సింహ్మా, నీరుడు స్వామి, సంతోష్, సందీప్, వినోద్, సంతోష్, సాయి, విక్రమ్, హనుమాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్టేషనరీ సామాగ్రీ, బ్యాగుల అందజేత



గండిపేట్(క్రైం మిర్రర్): విద్యార్థులు చక్కగా చదువుకున్నప్పుడే తాము అనుకున్న లక్ష్యాలను చేరుకుంటారని అందుకు కష్టపడి చదవాలని మణికొండ మాజీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ మండల పరిషత్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఖాజాగూడ ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల సహకారంతో 120 లంచ్ బాక్స్‌లు, బ్యాగులు, టోపీలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధశరథ్‌నాయక్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బుద్దోళ్ల శ్రీరాములు, మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ కుమార్, లక్ష్మీశ్రీ, నాయకులు శ్రావణ్‌కుమార్, విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు





చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని 3, 4, 5, 6, 11 అంగన్‌వాడి కేంద్రాలలో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ టి శోభారాణి, అధ్యక్షత వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... చిన్నారులకు అంగన్‌వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాల చదువును పూర్తి చేసి ఒకటో తరగతి కి అర్హత పొందిన పిల్లలకు ధ్రువపత్రాలను అందజేశారు. పిల్లలకు కావలసిన అన్ని సౌకర్యాలను అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రభుత్వం కల్పిస్తుందని పిల్లలను కేంద్రాలకు విధిగా పంపాలని సూచించారు. అంగన్ వాడీ కేంద్రాలకు వెళ్లే పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న ప్రోత్సహకాలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి పిల్లలు, తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు సంధ్యారాణి, రహీన్, ఐలమ్మ, పార్వతమ్మ పాల్గొన్నారు.


క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188



## రాష్ట్రస్థాయిలో ప్రథమ శ్రేణి మార్పులు సాధించిన వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థులు

గండిపేట్(క్రైం మిర్రర్): రాష్ట్రస్థాయి ప్రథమ శ్రేణి మార్పులను వ్యాలీ ఓక్ జూనియర్ కళాశాల విద్యార్థులు సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్‌ఫలితాల్లో కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. ప్రథమ సంవత్సరంలో సి.అక్షయ(470/ 469) మార్కులు సాధించింది. అలాగే 468 మార్కులు సాధించిన విద్యార్థులు, 460కి పైగా 71 మంది విద్యార్థులు మార్కులు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా కళాశబ్యూల అధ్యాపకులు అక్షయను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించేందుకు విద్యార్థులకు ఉత్తమ బోధన అందిస్తున్నామన్నారు. ఉత్తమ విద్యాబోధన అందిస్తున్న అధ్యాపక బృందాన్ని యాజమాన్యం అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లో కెఎల్ఎన్ కళాశాల ఘన విజయం

## స్టేట్ ఫస్ట్ ర్యాంకులతో మిర్యాలగూడ విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన








క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన తాజా ఫలితాల్లో మిర్యాలగూడకు చెందిన కెఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. వివిధ విభాగాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకులను సాధించి, కళాశాల ఖ్యాతిని రాష్ట్రవ్యాప్తంగా చాటించారు. ప్రధాన విజయాలు:

జూనియర్ ఎంపీసీ విభాగంలో ఎస్.కె. అస్రా 468/470 మార్కులతో రాష్ట్ర ప్రథమ ర్యాంక్

జూనియర్ బైపీసీ విభాగంలో కె. మేఘన 438/440 మార్కులతో స్టేట్ ఫస్ట్

సీనియర్ ఎంపీసీలో కె. వంశీ 992/1000 మార్కులతో స్టేట్ టాపర్

సీనియర్ బైపీసీలో ఎస్. పావని 990/1000, ఎస్. సమీనా మరియు ఎస్.కె. షాఫియా తలో 985 మార్కులతో రాష్ట్రస్థాయి టాపర్లుగా నిలిచారు.

ఈ గౌరవాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు పిఎల్ఎన్ రెడ్డి, టి. నరేందరెడ్డి, టి. హనుమంత రెడ్డి, చైతన్య, ఆనంద్ లు అభినందించారు. టాపర్‌లకు మిఠాయిలు తినిపించి సన్మానించారు.

**విశేష ఫలితాల విశ్లేషణ:**

జూనియర్ ఎంపీసీలో 460 పైగా మార్కులు సాధించిన విద్యార్థుల సంఖ్య: 40

జూనియర్ బైపీసీలో 430 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు: 10

సీనియర్ ఎంపీసీలో 980 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు: 20

సీనియర్ బైపీసీలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించినవారు: 15 మంది

ఇంటర్ ఫలితాలతో పాటు, ఐఐటీ, నీట్, ఎంసెట్ వంటి పోటీ పరీక్షల్లోనూ మెరిసే ఫలితాలు సాధిస్తున్న తమ విద్యార్థులు, కార్పొరేట్ కళాశాలలకు దీటుగా పోటీపడతారని, విద్యారంగంలో కెఎల్ఎన్ స్థానాన్ని మరింత బలంగా నిలబెట్టుకుందని యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది.




## వర్షాకాలానికి ముందు నర్సరీలు సిద్ధం చేయండి

**మొక్కల సంరక్షణపై అధికారులు కృషి చేయాలి**

**వాటర్ ట్యాంకు తండా నర్సరీని పరిశీలించిన ఎంపిడిఓ శేషగిరిశర్మ**

క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలంలోని వాటర్ ట్యాంకు తండాలో ఉన్న మొక్కల నర్సరీని మంగళవారం ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కల పెంపక పరిస్థితులను ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ, మండల వ్యాప్తంగా 8000 మొక్కల పెంపు లక్ష్యంగా ప్రభుత్వం పథకం రూపొందించిందన్నారు. వచ్చే జూన్ నెల వర్షాకాలం ప్రారంభంలో ప్రభుత్వ సూచనల మేరకు నాటకం కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలిపారు.పంచాయతీ కార్యదర్శులు ప్రతి ఒక్కరు తమ పరిధిలో ఉన్న నర్సరీలలో మొక్కలను తగిన స్థాయిలో పెంచి, పెద్ద సైజు మొక్కలుగా మారేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మొక్కల సంరక్షణ, రవాణా, నాటడం ముందస్తుగా సన్నద్ధం కావాలని సూచించారు.అతను పంచాయతీ కార్యదర్శికి మొక్కల రక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. హరితహారం వంటి కార్యక్రమాల విజయవంతానికి అధికారుల కృషి కీలకమని ఎంపిడిఓ అన్నారు.

## రైతులు పండించిన పంట వరి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి

**డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ కనక%శీ% మొగులయ్య మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు**

**బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్**



క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: రైతులు పండించిన పంటను ప్రభుత్వము ప్రారంభించిన వరి కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకోవాలి అని డిసిసి ఉపాధ్యక్షులు బొలుసు. భీమిరెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ కనకం.మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు పరిగి బ్లాక్ బి అధ్యక్షులు కర్రి భరత్ కుమార్ సూచించారు.వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని తిర్మలాపూర్ ఇప్పాయిపల్లి రాంపూర్ గ్రామాలలో మంగళవారం పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటను దళారులకు అమ్మి వారి చేతిలో మోసపోవద్దని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ధాన్యానికి క్వింటాలుకు ఏ గ్రేడు ఉన్న ధాన్యానికి 2320 రూపాయలు బి గ్రేడు ఉన్నదాన్న 2300 రూపాయలు దర నిర్ణయించిందని అలాగనే 500 బోనస్ ప్రభుత్వం రైతులకు ఇస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు పెంట మీద వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, ప్రకాష్ రెడ్డి, సీఈవో బక్క రెడ్డి,ఇప్పాయిపల్లి మాజీ ఎంపిటిసి గుండుమల్ల ఆనంద్, ఇప్పాయిపల్లి మాజీ సర్పంచ్ బాల్రెడ్డి కృష్ణయ్య మానెమ్మ లక్ష్మయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి మండల యువజన విభాగ అధ్యక్షులు చింతకాయల జంగయ్య సాయిలు గోపాల్ రైతులు వెంకటయ్య అంజయ్య చంద్రయ్య బోరింగ్ నర్సింహులు వడ్డీ వెంకటయ్య, ఏంకంటి రాములు, కామారం ఆంజనేయులు ఫీల్డ్ అసిస్టెంట్ కురంపల్లి నర్సింలు, పంచాయతీ కార్యదర్శి ఎండి హయుబ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా సమస్యల సాధనకై సాగుదాం

## ఈ నెల 28న సిపిఎం పాదయాత్రను విజయవంతం చేయాలి

## సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్





చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై ఈనెల 28న చలో కలెక్టరేట్ సిపిఎం పాదయాత్ర - మహా ధర్నా ను విజయవంతం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో నిర్వహించిన సిపిఎం మండల, చౌటుప్పల మున్సిపాలిటీల సంయుక్త సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ హాజరై మాట్లాడుతూ... యాదాద్రి భువనగిరి జిల్లా గా ఏర్పడి ఏండ్లు గడిచిన పాలకులు మారుతున్నారు కానీ పాలన తీరు మారడం లేదని అన్నారు. ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని విమర్శించారు. జిల్లా అంతటా సాగునీటి, త్రాగునీటి సమస్య లు అలానే ఉందని అన్నారు. మూసి జల కాలుష్యం నుండి శాశ్వత విముక్తి కోసం జిల్లాలోని అన్ని చెరువులు, కుంటలు, కాల్వలు, బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను అందించే ప్రణాళిక రూపొందించాలన్నారు. ఎయిమ్స్ ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యం అందించాలన్నారు. చౌటుప్పల్ లో డిగ్రీ కళాశాలను, చౌటుప్పల్లో వంద పడకల ఆసుపత్రిని త్వరితగతిన పూర్తిచేసి సేవలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ షాపులు లేని గ్రామాలకు రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సమర్ధవంతంగా అమలు చేయాలన్నారు. అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికై ఈనెల 28న జరగబోయే ధర్నా కార్యక్రమంలో కలెక్టర్ కి మెమోరాండం ద్వారా సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, నాయకులు చీర్క సంజీవరెడ్డి, పొట్ట శ్రీను, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, పల్లె మధు కృష్ణ, తడక మోహన్, బొడ్డు అంజిరెడ్డి, భావండ్లపల్లి స్వామి, కందగట్ల ఆనంద్, అంతటి అశోక్, కొండే శ్రీశైలం, బద్దం లింగస్వామి, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, బోదాసు నరేష్, తిగుళ్ళ శ్రీనివాస్, లక్ష్మమ్మ, బొడ్డు రాజు, చికురు ఈదయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ వాల్ పోస్టర్న విడుదల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు



**క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా :** కుల్కచర్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మంగళవారం చలో వరంగల్ వాల్ పోస్టర్ విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వరంగల్లో జరిగే బీఆర్ఎస్ పార్టీ మహాసభకు తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాల్గొంటారు కావున ఈ మహా గర్జనకు కుల్కచర్ల మండలంలోని గ్రామాల నుండి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కేబి రాజు, మాజీ ఎంపిపి రాజన్న మాజీ ఎంపీటీసీ మాలె కృష్ణయ్య గౌడ్,పాంబండ మాజీ చైర్మన్ జి రాములు, మండల బిఆర్ఎస్ పార్టీ ప్రదానకార్యదర్శి గజ్జి లక్ష్మయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు యం.రాములు గౌడ్,యం.అంజిలయ్య గౌడ్, కె.వెంకటయ్య,బ్రుంగి శ్రీశైలం, సంజీవులు గౌడ్,మాజీ సర్పంచి రఘు, ఇప్పాయిపల్లి మాజీ ఎంపిటిసి గుండుమల్ల ఆనంద్,మాజీ ఎంపిటిసి,మాజి ఎంపీటీసీ రాములు,జట్టిగళ్ల వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాశ్మీర్‌లో మరోమారు పెట్రేగిన ఉగ్రవాదులు

### పర్యాటకులపై కాల్పులు: ముగ్గురు మృతి

**శ్రీనగర్,(క్రైమ్ మిర్రర్):** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదులు మరోమారు పెట్రేగి పోయారు. పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిలో ముగ్గురు మృతి చెందగా, 9మంది తీవ్రంగా గాయపడ్డారు. మంగళవారం అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో పర్యటిస్తున్న పలువురు పర్యటకులపై ఉగ్రవాదులు ఒక్కసారిగా కాల్పులకు తెగబడ్డారు. మినీ స్విట్జర్లాండ్‌గా పేర్కొనే పహల్గాంలోని బైసరన్ ప్రాంతాన్ని ముష్కరులు లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాంతానికి కేవలం కాలినడకన లేదా గుర్రాలపై మాత్రమే చేరుకునే అవకాశం ఉంది.ప్రత్యక్షసాక్షుల ప్రకారం.. పర్యటకులపై అత్యంత సమీపం నుంచి ఉగ్రవాదులు కాల్పులు జరిపినట్లు- తెలిసింది. దీంతో అనేక మందికి గాయాలయ్యాయి. నా భర్త తలకు గాయమైంది. ఈ దాడిలో అనేక మంది గాయపడ్డారని ఓ బాధిత మహిళ ఫోన్‌లో తెలియజేసింది. సదరు మహిళ తన వివరాలు వెల్లడించనప్పటికీ.. ఆసుపత్రికి తరలించాలని వేడుకున్నారు. బైసరన్‌లో కాల్పుల శబ్దం వినిపించడంతో వెంటనే అప్రమత్తమై భద్రతా బలగాలను అక్కడకు తరలించినట్లు- స్థానిక పోలీసులు పేర్కొన్నారు. గాయపడిన వారిని హెలికాప్టర్ ద్వారా ఆస్పత్రికి తరలించారు. పహల్గాం ఆసుపత్రిలో 9 మంది బాధితులు చేరారని, వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని వైద్యులు వెల్లడించారు. 38 రోజుల పాటు- కొనసాగే అమర్‌నాథ్ యాత్ర జులై 3 నుంచి ప్రారంభం కానుంది. దేశవ్యాప్తంగా లక్షల మంది యాత్రికులు రెండు మార్గాల్లో ఇక్కడకు చేరుకుంటారు. అనంత్‌నాగ్ జిల్లాలో పహల్గాం మార్గంలోనే 48 కి.మీ మేర ఉండగా.. 14కి.మీ మార్గం గండేర్బల్ జిల్లా నుంచి ఉంటుంది. ఈ నేపథ్యంలో పర్యటకులపై ఉగ్రవాదులు దాడికి తెగబడటం ఆందోళన కలిగిస్తోంది.

## కార్పొరేట్ కాలేజీల ప్రకటనల్లో స్టార్లు

### అల్లు అర్జున్, శ్రీలీలలపై విద్యార్థి సంఘాల ఆగ్రహం

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** ఇటీవల ఐఐటి ,జేఈఈ ఫలితాలు వచ్చాయి. ఈ సందర్భంగా కార్పొరేట్ కాలేజీలు స్టార్స్ తో ప్రకటనలను గుప్పించడంపై వామపక్ష విద్యార్థి విభాగం ఎ.ఐ.ఎస్.ఎఫ్. మండిపడింది. అయ్యింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ హీరోయిన్ శ్రీలీలపై ఫైర్ అయ్యింది. ఎందుకంటే వీరిద్దరూ కార్పొరేట్ కాలేజీలకు బ్రాండ్ అంబాసిడర్స్ వ్యవహరిస్తున్నారు. అయితే... వారు ఏ కాలేజీలను ప్రమోట్ చేస్తున్నారో... ఆ యా విద్యాసంస్థలు తప్పుడు ప్రకటనలు చేస్తున్నాయని ఎ.ఐ.ఎస్.ఎఫ్. ఆరోపించింది. బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేసిన నటీనటులపై కేసులు పెట్టినట్టుగానే వీరిపైన కూడా క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేసింది. కాలేజీలు, వాటి యాజమాన్యం చేసే దారుణాలను పట్టించుకోకుండా కేవలం కోట్ల పారితోషికానికి ఆశపడి ఇలాంటి ప్రకటనలు చేయడం తగదని ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ విజయవాడ సిటీ కౌన్సిల్ తెలిపింది. సహజంగా స్టార్స్ కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రమోట్ చేస్తే... అక్కడ విద్యా, వసతి సౌకర్యాలు బాగుంటాయని విద్యార్థులు భావిస్తారని, కానీ కాలేజీలో చేరిన విద్యార్థుల జీవితాలతో ఆ యా సంస్థలు ఆడుకుంటున్నాయని వాపోయింది. వీరు నటించే యాడ్స్ కారణంగా విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అల్లు అర్జున్, శ్రీలీలపై చర్యలు తీసుకోవాలని ఎ.ఐ.ఎస్.ఎఫ్. డిమాండ్ చేసింది. కార్పొరేట్ కాలేజీలు ప్రభుత్వ నిబంధనలకు నీళ్ళు వదిలి, లక్షలు ఆర్జించడమే పరమావధిగా వ్యవహరిస్తున్నారు. లక్షల రూపాయల ఫీజులు వసూలు చేస్తూ, లక్షలాది మంది విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. వారి నిర్వహిస్తున్న హాస్టల్స్ లో కనీస వసతులు కూడా ఉండకపోవడంతో విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఎ.ఐ.ఎస్.ఎఫ్. పేర్కొంది. ఇలాంటి కార్పొరేట్ కళాశాల అకృత్యాలను వాటి బ్రాండ్ అంబాసిడర్స్ గా వ్యవహరించే నటీనటులు గమనించాలని, చాలా కాలేజీలు ఎక్కడో నార్త్ లో వచ్చిన ర్యాంకులను తమ విద్యా సంస్థలకు వచ్చినట్టుగా చూపిస్తున్నారని, వీటి నిజానిజాల నిగ్గు తేల్చాల్సి ఉందని వారు డిమాండ్ చేశారు.

## శిక్షణ విమానం కుప్పకూలి పైలట్ మృతి

**గాంధీనగర్,(క్రైమ్ మిర్రర్):** ఓ శిక్షణా విమానం కుప్పకూలడంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ మృతి చెందాడు. ఈ ఘటన గుజరాత్‌లోని అమ్రేలీ జిల్లాలో జరిగింది. అమ్రేలి పట్టణంలోని గిరియా రోడ్ ప్రాంతంలోని నివాస ప్రాంతంలో మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో విమానం కూలిపోయిందని అమ్రేలి పోలీసు సూపరింటెండెంట్ సంజయ్ ఖరత్ అన్నారు. అధికారుల వివరాల ప్రకారం.. అమ్రేలి విమానాశ్రయం నుండి బయలుదేరిందన ఓ ప్రైవేటు- సంస్థకు చెందిన శిక్షణ విమానం కాసేపటికే కూలిపోయింది. శాస్త్రి నగర్ ప్రాంతం సమీపంలో కూలిపోయిన విమానంలో మంటలు చెలరేగి దగ్ధమైంది. దీంతో అందులో ఉన్న ట్రైనీ పైలట్ చనిపోయాడు. ఈ ఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని ఎస్పీ తెలిపారు.

## సిఐని బెదిరించిన బోరుగడ్డ అనిల్ కేసు

### విచారణను 30కి వాయిదా వేసిన అనంత కోర్టు

**అనంతపురం,(క్రైమ్ మిర్రర్):** సీఐని బెదిరించారన్న కేసులో రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను అనంతపురం జిల్లా జైలులోనే ఉంచాలని మొబైల్ కోర్టు న్యాయమూర్తి ఆదేశించారు. చర్చి భూమికి సంబంధించిన కేసులో అప్పటి మూడో పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ మురళీ కృష్ణను బెదిరించారనే ఆరోపణతో బోరుగడ్డ అనిల్‌పై గతంలో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి మంగళవారం వాయిదా ఉండటంతో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉంటున్న అనిల్‌ని పోలీసులు పీటీ వారెంట్‌పై అనంతపురం తీసుకొచ్చారు. ఈ కేసుపై విచారణ చేపట్టిన మొబైల్ కోర్టు న్యాయమూర్తి.. విచారణను ఏప్రిల్ 30కి వాయిదా వేశారు. తదుపరి వాయిదా దగ్గర్లోనే ఉండటంతో రాజమహేంద్రవరం జైలుకు కాకుండా అనంతపురం జిల్లా జైలులోనే అనిల్‌ను ఉంచాలని న్యాయమూర్తి ఆదేశించారు.

# తప్పుచేసిన వారిపై చట్టప్రకారమే విచారణ

**సాక్ష్యాధారాలు లేకుండా కేసులు పెట్టడం లేదు**

### టిడిపిపై కేసులు పెట్టేందుకు సిఐడి దుర్వినియోగం

### పిఎస్ఆర్ అరెస్టై హోంమంత్రి అనిత

**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** తప్పు చేసిన వారికి శిక్షపడాలనే నినాదంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. తమ ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకు వెళ్లట్లేదని స్పష్టం చేశారు. తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నామని అన్నారు. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా.. గత జగన్ ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే చర్యలు తీసుకుంటు-న్నామని హోంమంత్రి అనిత చెప్పారు. తెదేపా హయాంలో ఏ అధికారీ ఇబ్బంది పడలేదని ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. వైకాపా అధికారంలో ఉన్న సమయంలో తప్పుడు పనులు చేయడం వల్లే అధికారులు ఇప్పుడు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ నేపథ్యంలో విజయవాడలో ఆమె మీడియాతో మాట్లాడారు. మేం చాలా సందర్భాల్లో ప్రతిపక్షంలో ఉన్నాం. అప్పుడు మాపై కేసులు నమోదయ్యాయి. మా వల్ల ఏ అధికారీ ఇబ్బంది పడిన పరిస్థితి లేదు. గత వైకాపా పాలనలో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు. మా పార్టీ నేతలందరిపైనా తప్పుడు కేసులు పెట్టారు. తెదేపా కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. మహిళలు అని చూడకుండా బెదిరింపులకు పాల్పడ్డారు. తెదేపా నాయకులను వేధించడానికి సీఐడీని వినియోగించిన వ్యక్తి జగన్. కూటమి ప్రభుత్వంలో సాక్ష్యాలు లేకుండా పోలీసులు ఏ కేసులోనూ ముందుకెళ్లడం లేదు.



తప్పు చేసిన వారిని పారదర్శకంగానే శిక్షిస్తున్నాం. తెలుగుదేశం నాయకులు, కార్యకర్తల్లో ఎంత ఆవేశం ఉన్నా, గత ప్రభుత్వంలో తప్పు చేసిన వారి పట్ల ఓ పద్ధతి ప్రకారం చట్టపరంగానే వెళ్తున్నాం. వైకాపా ప్రభుత్వంలో పనిచేసిన అధికారులే ఎందుకు అరెస్టు అవుతున్నారో ఆ పార్టీ ఆత్మవిమర్శ చేసుకోవాలని అనిత అన్నారు. జగన్ వల్ల గతంలో శ్రీలక్ష్మి లాంటి అధికారులు జైలుకు కూడా వెళ్లారని అనిత అన్నారు. జగన్ 4 గోడల మధ్య కాకుండా ప్రజల్లోకి వచ్చి అక్రమ కేసులు లాంటి మాటలు మాట్లాడితే, ప్రజలే సరైన సమాధానం చెప్తారన్నారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉన్నా ఏనాడూ టీడీపీ ప్రభుత్వంలో పనిచేసిన అధికారులు ఇబ్బంది పడలేదని అన్నారు. అక్రమ కేసులతో నాయకులు బలయ్యారే కానీ తమ వల్ల అధికారుల అరెస్టు జరగలేదని తేల్చిచెప్పారు. తెలుగుదేశం ప్రభుత్వం తప్పుచేయలేదనటానికి ఇదే నిదర్శనమని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌తో శభాష్ అనిపించుకోవటానికి ఇష్టం వచ్చినట్లుగా ప్రవర్తించిన అధికారులు ఇప్పుడు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇలాంటి వారంతా న్యాయస్థానాన్ని ఎదుర్కోవాల్సిందేనని ఏపీ హోంమంత్రి అనిత వెల్లడించారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యం తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకే డోర్ డెలివరీ హత్య కేసు పునర్ విచారణ జరుగుతోందని అనిత తెలిపారు.

# భారత్‌తో వాణిజ్య ఒప్పందం బలోపేతం

### ఇరు దేశాలు పరస్పరం ఇచ్చిపుచ్చుకునే ధోరణి

### రాజస్థాన్ పర్యటనలో యూఎస్ వైస్ వాన్స్ వెల్లడి


**జయపుర,(క్రైమ్ మిర్రర్):** భారత్‌తో వాణిజ్య ఒప్పంద చర్చలకు రోడ్‌మ్యాప్ ఖరారైందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తెలిపారు. మన బంధాన్ని బలోపేతం చేసుకోవడానికే మేం ఇక్కడకు వచ్చామని వాన్స్ స్పష్టం చేశారు. మీరు ఇలాగే చేయాలని అని పాఠాలు చెప్పడానికి మేం రాలేదని కూడా స్పష్టం చేశారు. రాజస్థాన్ రాజధాని జైపుర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గతంలో అలా జరిగింది. తక్కువ వేతనాలకు కార్మికులను అందించే దేశంగా భారత్‌ను గత ప్రభుత్వాలు చూశాయి. విమర్శలు చేశాయి. మన రెండు దేశాలు శ్రామిక శక్తిని గౌరవించే భాగస్వాములని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య ప్రపంచంలో అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభుత్వం ఇదే. మోదీకున్న ప్రజామోద రేటింగ్‌లు నాకు అసూయ కలిగించేలా ఉన్నాయి. ఇదే విషయాన్ని మోదీ వద్ద ప్రస్తావించాను. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలపై టారిఫ్‌లు విధించిన తరుణంలో వాన్స్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్న వాన్స్ వాణిజ్య ఒప్పందం దిశగా ప్రధాని మోదీతో చర్చలు జరిపిన సంగతి తెలిసిందే. వాణిజ్య చర్చలకు సంబంధించిన నిబంధనలను అమెరికా, భారత్ అధికారికంగా ఖరారు చేశాయి. ట్రంప్-మోదీ దార్శనికతను సాకారం చేసుకునే దిశగా ఇది కీలక అడుగని నేను భావిస్తున్నాను. మన దేశాల మధ్య ఒప్పందానికి ఇది రోడ్‌మ్యాప్‌గా మారనుందని వాన్స్ అన్నారు. అమెరికాతో పాటు- భారత్ అభివృద్ధి చెందాలని ట్రంప్ కోరుకుంటు-న్నారు. మన రెండు దేశాల భాగస్వామ్యం వృద్ధి చెందాలన్నదే ట్రంప్ ఆకాంక్ష. ఇక భారత శిల్పాకళా నైపుణ్యం నన్ను అబ్బురపరిచింది. భారత్.. చరిత్ర, సంప్రదాయాలతో సుసంపన్నమైంది. భవిష్యత్తు పట్ల భారత్ దార్శనికత మెచ్చుకోదగినది. అభివృద్ధి చెందేందుకు భారత్‌లో ఎన్నో అవకాశాలున్నాయి. అలాగే ఏదో సాధించాలనే తపన భారతీయుల్లో అధికం అని వాన్స్ కొనియాడారు. కాగా.. అమెరికాకు వివిధ దేశాల నుంచి వచ్చే దిగుమతులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పన్నుల మోత మోగించిన సంగతి తెలిసిందే.

# అంచనాలు పెంచి దోచేస్తున్నారు

### విశాఖలో అప్పనంగా భూములు కట్టబెట్టారు

### పిఎసి సమావేశంలో ప్రభుత్వంపైజగన్ ఫైర్

అమరావతి,ఏప్రిల్22(ఆర్ఎన్ఎ): ప్రతిపనిలోనూ అంచనాలను పెంచి దోచేస్తున్నారని, కూటి ప్రభుత్వంపై వైకాపా అధినేత జగన్ మండిపడ్డారు. ఈ మేరకు పార్టీ పొలిటికల్ అఫర్స్ కమిటీ ,పీఏసీ సమావేశంలో ప్రభుత్వంపై ఘాటు వ్యాఖ్యలు చేశారు. రోమన్ రాజుల కాలంలో గ్లాడియేటర్‌లను పెట్టి.. గ్యాలరీల్లో ప్రజలను పెట్టి, మనుషులను చంపుకునే పోటీలు పెట్టేవారు. వినోదం కింద రోజుకో దుర్మార్గమైన ఆటలు పెట్టి.. ప్రజలను అందులో మునిగేలా చేసేవారు. దీనివల్ల ప్రజలు తమ కష్టాలను, బాధలను వదిలేస్తారని అభిప్రాయం.. ఇప్పుడు మన పరిస్థితి అలానే ఉంది.. విశాఖలో 3వేల కోట్ల భూమిని ఊరుపేరులేని కంపెనీకి రూపాయికే కట్టబెట్టారు. లులూ గ్రూపునకు 1500-2000 కోట్ల విలువైన భూమిని కట్టబెట్టారు. రాజధానిలో నిర్మాణపు పనుల అంచనాలను విపరీతంగా పెంచి దోచేస్తున్నారు. అప్పటి రేట్లతో పోలిస్తే సిమెంటు, స్టీల్ రేట్లు పెరిగాయి. 36 వేల కోట్ల పనులను ఇప్పుడు 77 వేల కోట్లకు పెంచారని మండిపడ్డారు. జ్యుడిషియల్ ప్రివ్యూ, రివర్స్ టెండరింగ్ తీసేశారు.. మొబలైజేషన్ అడ్వాన్స్‌లు తీసుకు వచ్చారు. ఇంత దోపిడీని గతంలో



ఎప్పుడూ చూడలేదని వైఎస్ జగన్ అన్నారు. గతంలో మనం చేసినట్టుగా ఎందుకు బటన్‌లు నొక్కడంలేదని అడిగాను. బటన్‌లు నొక్కితే చంద్రబాబు లాంటివారికి ఏమీ రాదు. ప్రజల ఖాతాలకే నేరుగా వెళ్తోంది. అందుకనే చంద్రబాబు బటన్‌లు నొక్కడంలేదు అంటూ ఎద్దేవా చేశార.. రాష్ట్రానికి సంబంధించిన ఆదాయాలు తగ్గిపోతున్నాయి.. దేశ వ్యాప్తంగా ఆదాయాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పెద్దల జేబుల్లోకి ఆదాయాలు పెరుగుతున్నాయి. ఏదైనా ముఖ్యమైన ప్రజలకు సంబంధించిన సమస్య బయటకు వచ్చిందంటే, వెంటనే చంద్రబాబునాయుడు డైవర్ట్ చేస్తున్నాడు. ఏమీలేకపోతే.. జగన్ మీద ఎవరో ఒకర్ని తీసుకు వచ్చి మాట్లాడిస్తున్నాడు. లేకపోతే ఎవరో ఒకర్ని అరెస్టు చేస్తున్నాడు. ప్రజల నోటిలోకి నాలుగేళ్లు ఇప్పుడు ఎందుకు పోవడంలేదు. గత ప్రభుత్వ పథకాలన్నీ ఎందుకు రద్దుచేశారని ప్రశ్నించారు..సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు ఏమయ్యాయని నిలదీశారు. ఆరోగ్యశ్రీ పూర్తిగా ఎత్తివేశారు. 3500 కోట్ల బకాయిలు ఎందుకు పెట్టారు.. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వడంలేదు. ప్రతి క్వార్టర్‌కు 700 కోట్లు- ఇవ్వాలి. ఫీజు రియింబర్స్ మెంట్, వసతీ దీవెన కింద 3900 కోట్లు- బకాయి గత ఏడాది పెట్టారు. ఇప్పుడు ఈ ఏడాది ప్రారంభమైంది. మళ్లీ ఈ ఏడాది ఫీజు రియింబర్స్‌మెంట్ కలుపుకుంటే 7 వేల కోట్లకు గాను 700 కోట్లు- ఇచ్చాడు. ఏ రైతుకు గిట్టు-బాటు-ధరలేదు. పెట్టు-బడి సహాయం లేదు. ఉచిత పంటల బీమా లేదు.. వ్యవస్థల్లో పారదర్శకత లేదు. పెన్షన్లు నాలుగు లక్షలు తగ్గించాడు. కొత్తగా ఒక్క పెన్షన్ ఇచ్చింది లేదు. ఎక్కడ చూసినా రెడ్‌బుక్ పాలనే కనిపిస్తోంది.

## గిరిజనుల కోసం స్పెషల్ డీఎస్సీ

### సిపిఎం నేత శ్రీనివాస రావు డిమాండ్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** జిఓ నెంబరు 3పై ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి గిరిజన స్పెషల్ డిఎస్‌సికి వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మెగా డిఎస్‌సి పూర్తయ్యాక జిఓ నెంబరు 3పై ఆలోచిస్తామని మంత్రి సంధ్యారాణి చెప్పడం ఆదివాసీ యువతను నిరాశకు గురిచేసిందని పేర్కొన్నారు. 30వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉంటే మెగా డిఎస్‌సి పేరుతో 16,344 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ విడుదల చేసిందని తెలిపారు. ఇందులో మన్యం అల్లూరి రెండు జిల్లాల్లో 889 పోస్టులు ఉంటే గిరిజనులకు దక్కేవి కేవలం 45 పోస్టులేనని పేర్కొన్నారు. 1/70 చట్టం పరిధిలో నోటిఫై ఏజెన్సీ ప్రాంతాల్లో విద్య, ఉద్యోగాల్లో 100 శాతం గిరిజనులకే ఇవ్వాలని, దానికోసమే గతంలో జిఓ నెంబరు 3 అమలు చేశారని తెలిపారు. దానిని కోర్టు రద్దు చేశాక, ఐదేళ్ల నుండి ఆందోళనలు చేస్తున్నా ఇప్పటికీ పునరుద్ధరించలేదని, ఎన్నికల్లో చంద్రబాబు చేసిన వాగ్దానానికి అతీగతి లేదని తెలిపారు. ఇప్పటి-కై-నా ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని, మెగా డిఎస్‌సికి ముందే ఎస్‌సి వర్గీకరణకు ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చి అమలు చేస్తున్నట్లు-గానే జిఓ నెంబరు 3పైనా ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని కోరారు. గిరిజన యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, ఆదివాసీ యువత, ఉపాధి అభివృద్ధిపై ఏ మాత్రమూ చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ప్రత్యేక డిఎస్‌సి ప్రకటించాలని డిమాండు చేశారు. మెగా డిఎస్‌సికి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లో అభ్యర్థుల అభ్యర్థన మేరకు వయో పరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు. గతంలో అనేకసార్లు నిరుద్యోగులు ఆందోళనలూ చేశారని, టిడిపి కూడా వీటిని బలపర్చిందని తెలిపారు. వాటిని పరిగణనలోకి తీసుకుని వయో పరిమితి సడలించాలని కోరారు. బిపిఈడి చదివి మెమోలెఉ రాని వారికి కూడా గతంలో మాదిరి అవకాశం కల్పించాలని, లైబ్రేరియన్ పోస్టులను కూడా డిఎఓస్‌సిలో కలిపి లేదా ప్రత్యేక నోటిఫికేషన్లైనా వెంటనే విడుదల చేయాలని కోరారు. సిలబస్ విస్తృత

# రైతుల చుట్టం భూ భారతి చట్టం

## యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు





చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: భూ భారతి చట్టం రైతుల చుట్టంగా మారానుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు అన్నారు. 23 సెక్షన్స్ 19 రూల్స్ తో అతి చిన్న చట్టంగా భూ భారతి చట్టం రూపొందించబడిందని తెలిపారు. మండలాల వారీగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి చట్టంపై అవగాహన వచ్చేలా చేస్తామన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భూ భారతి చట్టంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి రూపాయి ఖర్చు లేకుండా భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. ప్రయోగాత్మకంగా కొన్ని మండలాల్లో భూ భారతి చట్టం అమలు పరిచి చట్టంలో ఇంకా ఏమైనా లోపాలు ఉన్నా సవరిస్తామని చెప్పారు. ధరణిలో అప్పీలు వ్యవస్థ లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారని భూ భారతిలో సెక్షన్ 15 లో అప్పీలు వ్యవస్థ ఉందని దీంతో కింది స్థాయిలో అన్యాయం జరిగితే ఉన్నతాధికారులకు అప్పీలు చేయవచ్చని తెలిపారు. రైతులు తమ భూ సమస్యలు ఉంటే సంవత్సరం లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. త్వరలో లైసెన్స్ సర్వేయర్ లను నియమించి భూ రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును పాసుబుక్ పై వచ్చేలా ముద్రిస్తామని అన్నారు. మే 1 నుంచి నియోజకవర్గానికి ఒక మండలాన్ని ఎంపిక చేసి భూ భారతి ద్వారా రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. సెక్షన్ 6 ద్వారా సాదాభైనామాలకు పరిష్కారం లభించనుందని తెలిపారు. అనంతరం రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా భూ భారతి చట్టం పనిచేయాలని శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం సూచించారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో భూభారతి చట్టంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం హాజరై మాట్లాడారు. తెలంగాణ సాయుధ పోరాటం నుండి భూమికోసం తెలంగాణలో ఎన్నో ఉద్యమాలు నిర్వహించారని కానీ నేటికీ భూ సమస్యలు తీరలేదని అన్నారు. ధరణి చట్టంలో అనుభవదారు కాలం తీసివేయడంతో గతంలో అమ్ముకున్నా రైతుల పేరు పై తిరిగి భూమి రావడంతో వారు ఇతరులకు అమ్ముకొని గ్రామాలలో భూ సమస్యలను సృష్టించారని అన్నారు. భూ భారతి చట్టంలో తిరిగి అనుభవదారు కాలాన్ని ప్రవేశపెట్టడం శుభపరిణామం అన్నారు. గతంలో ధరణిలో ఒక సర్వే నెంబర్ లోని కొంత భూమిలో సమస్యలు ఉంటే ఆ సర్వే నెంబర్ లోని పూర్తి విస్తీర్ణాన్ని బ్లాక్ చేయడం జరిగిందని, దీంతో సామాన్య రైతులు తమ అవసరాలకు భూమిని అమ్ముకోకుండా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. ఇలాంటి సమస్యలు భూభారతిలో పునరావృత్తం కాకుండా అధికారులు పనిచేయాలని సూచించారు. భూభారతి చట్టం అమలులో అధికారుల పాత్ర ముఖ్యమైనదని అందుకు అనుగుణంగా అధికారులంతా పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణిని తీసివేస్తామని చెప్పి ఇచ్చిన హామీ ప్రకారం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం ప్రాంతంలోని గిరిజనుల పోడు భూముల సమస్యలను కూడా భూభారతి చట్టంతో పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అప్పీల్ వ్యవస్థ లేకుండా ధరణి నిరంకుశ చట్టంగా మార్చారని, భూభారతిలో అప్పీల్ వ్యవస్థ రావడం రైతులు సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్రంలో సర్వేయర్ల కొరత తీవ్రంగా ఉందని వెంటనే సర్వేయర్లను నియమించి రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ హరికృష్ణ, చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయంలో ధరిత్రి దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు

చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ధరిత్రి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు హాజరై ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ధరిత్రి దినోత్సవం ఏప్రిల్ 22 న ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే వార్షిక కార్యక్రమం అన్నారు. 1970 లో మొదటి ధరిత్రి దినోత్సవం జరుపుకున్నామని అన్నారు. పర్యావరణ పరిరక్షణ గురించి ప్రజల్లో అవగాహన కలిగించడమే దీని ముఖ్య ఉద్దేశమని అన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తగ్గించడం, నీటిని ఆదా చేయడం వంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వి హనుమంత రావు, అదనపు కలెక్టర్ , సీఈవో మేడమ్, పిడి డి ఆర్ డి ఏ, ఆర్డీవో శేఖర్ రెడ్డి , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి తుమ్మలూరు విద్యార్థులు

### హర్షం వ్యక్తం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులు, తుమ్మలూరుగ్రామస్తులు



మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్): మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు గ్రామంలో విద్యార్థులు,గ్రామ ప్రజలు ఆనందోత్సవంలో మునిగిపోయారు.సోమవారం వెలువడిన ఇంటర్ ఫలితాలలో తుమ్మలూరు గ్రామానికి చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రధాన ర్యాంకులు సాధించారు.ఇంటర్ మొదటి సంవత్సరంలో తెలంగాణా మొత్తలో రాష్ట్ర స్థాయి మొదటి ర్యాంక్ మార్కులు 468 కాగా, తుమ్మలూరు గ్రామానికి చెందిన ముసిలి.భాగ్య జంగయ్య దంపతుల కుమారుడు ముసిలి.అనురూత్ 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంక్ సాధించాడు. మరో విద్యార్థి గంట సరిత వెంకట్ రెడ్డిల కుమారుడు గంట.మని చరణ్ రెడ్డి 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాదించాడు.అలాగే పులిగిండ్ల. సునీత గోవర్ధన్ చారిల కుమారుడు యశ్వంత్ కూడా 466 మార్కులతో స్టేట్ మూడవ ర్యాంక్ సాధించాడు.అదేవిధంగా గ్రామం నుండి ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నా మరో విద్యార్థిని బొల్ల.మోనిక (కావలి కిష్టయ్య మనవరాలు) ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 987 మార్కులతో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మార్కులు సాధించింది. తెలంగాణ రాష్ట్ర స్థాయిలో ప్రధాన 2 %ఽ% 3 ర్యాంకులు తుమ్మలూరు గ్రామ విద్యార్థులు సాధించటం పట్ల గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేసారు.ఈ ఆణిముత్యాలు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తు,ఉన్నత స్థానాలకి ఎదగాలని కోరారు.గ్రామంలోని ప్రతి విద్యార్థి వీరిని ఆదర్శంగా తీసుకుంటూ,విద్య పట్ల ఆసక్తి పెంచుకొని ప్రతి ఒక్కరు బాగా కష్టపడుతు మంచి ఉన్నత స్థానాలకి ఎదగాలని గ్రామస్తులు కోరారు.

## వరుస కేసుల్లో అరెస్ట్‌లు

### రాజ్‌కసిరెడ్డి అరెస్ట్‌తో లిక్కర్ లాబీలో భయాలు

### పోలీసు అధికారుల అరెస్ట్‌తో వైకాపాలో గుబులు

అమరావతి,(క్రైమ్ మిర్రర్): లిక్కర్ కేసులో రాజ్‌కసిరెడ్డిని సిట్ విచారించింది. ఆయన నుంచి పలు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. మద్యం మూలాలు తాకుతుండటంతో జగన్ పార్టీలోని కొంతమంది నేతలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఇకపోతే రెడ్‌బుక్ రాజ్యంగం నడిపిస్తున్నారని వైకాపా నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. మద్యం కుంభకోణంలో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అరెస్టయి, ప్రస్తుతం సిట్ విచారణలో ఆయన ఉన్నారు. కసిరెడ్డి రిమాండ్ రిపోర్ట్‌ను పోలీసులు తయారు చేస్తున్నారు. అలాగే హైదరాబాద్‌లో ఇంటెలిజెన్స్ మాజీ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్ట్ అయిన విషయం తెలిసిందే. ముంబై నటి కాదంబరి జత్వాని అక్రమ అరెస్ట్ కేసులో ఆంజనేయులను ఏపీ సీఐడీ అధికారులు అరెస్ట్ చేశారు. 2024 ఫిబ్రవరి రెండో తేదీన ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 4వ తేదీన ఈ కేసులో జత్వానిపై గతంలో ఫిర్యాదు చేసిన కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశారు. ఇదే కేసులో అప్పటి విజయవాడ సీపీ కాంతి రాణాటాటా, డీసీపీ విశాల్ గున్ని, ఇంటెలిజెన్స్ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులపై ఏపీ సీఐడీ అధికారులు కేసు నమోదు చేశారు. ఈ ముగ్గురిని ప్రభుత్వం సస్పెండ్ చేసింది. పీఎస్ఆర్ ఆంజనేయులపై రిమాండ్ రిపోర్ట్‌ను సీఐడీ అధికారులు తయారు చేస్తున్నారు. ఈ కేసులో కీలకంగా డీసీపీ విశాల్ గున్ని స్టేట్‌మెంట్ మారింది. తనను అప్పటి ఇంటెలిజెన్స్ బాస్ ఆంజనేయులు పిలిస్తేనే సీఎంఓకు వెళ్లానని విశాల్ గున్ని చెప్పారు. తనకు ఫ్లైట్ టిక్కెట్లు కూడా ఆ రోజు సీపీ కార్యాలయంల్లో కొన్నారని విశాల్ గున్ని వివరించారు. ఈ కేసులో కాంతి రాణా టాటా, విశాల్ గున్నిలకు ఏపీ హైకోర్ట్ ముందస్తు బెయిల్ ఇచ్చింది. ముందస్తు బెయిల్‌కు కూడా పీఎస్ఆర్ ఆంజనేయులు పిటీషన్ వేయలేదు. మాజీ ఎంపీ రఘురామపై టార్చర్ కేసులో కూడా ఆంజనేయులు నిందితుడిగా ఉన్నారు. గుంటూరు నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో సీఐడీ మాజీ డీజీ పీవీ సునీల్ కుమార్ కూడా నిందితుడిగా తేల్చారు. ఈ కేసులో కూడా సునీల్, ఆంజనేయులు ముందస్తు బెయిల్ తీసుకోలేదు. జత్వాని కేసులో అరెస్ట్ తర్వాత ఆంజనేయులను రిమాండ్‌కు పంపితే రఘురామ కేసులో పీటీ వారెంట్ వేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు.

## హిరోషిమాను సందర్శించిన సిఎం బృందం

### అణుదాడి మృతులకు నివాళి



హైదరాబాద్,(క్రైమ్ మిర్రర్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారంజపాన్ లో బిజీబిజీగా గడిపారు. పెట్టుబడులు రాబట్టడమే లక్ష్యంగా జపాన్ వెళ్లిన తెలంగాణ రైజింగ్ టీమ్ హిరోషిమా నగరాన్ని సందర్శించింది. సీఎం రేవంత్రెడ్డి మంత్రి శ్రీధరాబాబుతో కలిసి జాతిపిత, శాంతిదూత మహాత్మగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం హిరోరోషిమా పీస్ మెమోరియల్ పార్క్, అటామిక్ బాంబ్ డోమ్ ను వారు సందర్శించారు. రెండో ప్రపంచ యుద్ధంలో అణు బాంబు దాడిలో మరణించిన వారి స్మృతి చిహ్నం వద్ద పూలమాల వేసి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. హిరోషిమా అసెంబ్లీని కూడా సందర్శించారు. సిఎం రేవంత్ బృందం జపాన్‌లోని హిరోషిమా ప్రిఫెక్చర్‌ను సందర్శించింది. హిరోషిమా ప్రిఫెక్చరల్ అసెంబ్లీ హాల్ సందర్శనకు వెళ్లిన బృందానికి అసెంబ్లీ స్పీకర్ తకాషి నకమోటో, వారి శాసనసభ్యుల బృందం ఘనంగా స్వాగతించింది. ముఖ్యమంత్రి వెంట ఐటీ–, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, అధికారులు జయేష్ రంజన్, వి. శేషాద్రి, అజిత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అసెంబ్లీని సందర్శించారు. శాసనసభ్యుల సమావేశాన్ని ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ 'హిరోషిమాకు రావటం గౌరవంగా ఉంది. హిరోషిమా అంటే ఆశ. ప్రజలు కలిసికట్టుగా పనిచేస్తే ఏదైనా సాధ్యమని ప్రపంచానికి నిరూపించిన నగరం. హిరోషిమా మాదిరిగానే ప్రజలు ఆశలు, ఆకాంక్షలు, పోరాటానికి చిహ్నం తెలంగాణ. దూరదృష్టితో విజయం సాధించిన రాష్ట్రం' అని అన్నారు. 'శాంతి, స్థిరత్వం, సమృద్ధి వంటి విలువలను పంచుకుందామని మంత్రి శ్రీధర్బాబు హిరోషిమా ప్రభుత్వానికి పిలుపునిచ్చారు. పెట్టు–బడులకు కాకుండా పరస్పర సహకారం, భాగస్వామ్యం గురించి మాట్లాడటానికి వచ్చామని, కలిసికట్టు–గా మెరుగైన, పచ్చని, సమగ్రమైన ప్రపంచాన్ని నిర్మిద్దామని అన్నారు. ఇప్పటికే యాభైకి పైగా జపాన్ కంపెనీలు తెలంగాణలో అద్భుతంగా పనిచేస్తున్నాయని, మరిన్ని కంపెనీలను మంత్రి స్వాగతించారు. క్లీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ–, ప్రిసిసన్ మ్యానుఫాక్చరింగ్, గ్రీన్ హైడ్రోజన్ రంగాల్లో గొప్ప అవకాశాలున్నాయని అన్నారు. తెలంగాణను సందర్శించి, రాష్ట్ర ప్రగతిని స్వయంగా చూడాలని హిరోషిమా ప్రభుత్వ అధికారులు, పారిశ్రామికవేత్తలను మంత్రి ఆహ్వానించారు.

## వైకాపా పాలనలో అగ్నిమాపక శాఖను నిర్వీర్యం

### భవనాలకు అగ్నిమాపక నిబంధనలు అమలుచేయాలి

### అలసత్వం వీడని ఉద్యోగులపై చర్యలు తప్పవు

### హెచ్చరించిన హోంమంత్రి అనిత

విజయవాడ,(క్రైమ్ మిర్రర్): గత వైకాపా ప్రభుత్వం అగ్నిమాపక శాఖను నిర్వీర్యం చేసిందని ఏపీ హోం మంత్రి అనిత విమర్శించారు. గతంలో దీనిని పనికిరాని శాఖగా పరిగణించి పక్కన పెట్టినట్లు ఉన్నారని అన్నారు. ఈ క్రమంలో సినామా హాల్స్, మాల్స్ తదితర కట్టడాలకు అనుమతుల విషయంలో కఠినంగా ఉండాలని అన్నారు. అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు చింతించకుండా ముందే నిబంధనలు అమలు చేయాలన్నారు. శాఖ పనితీరుపై ఆమె మంగళవారం సమీక్ష నిర్వహించారు. కొత్తగా 22 అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని, 122 అగ్నిమాపక వాహనాలను అందుబాటు–లోకి తీసుకొస్తామని చెప్పారు. ప్రాణాలకు తెగించి పోరాడే అగ్నిమాపక సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు– తెలిపారు. అగ్నిమాపక శాఖ పనితీరుపై ఏపీ హోం మంత్రి అనిత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు ఉన్నతాధికారులపైనా విమర్శలున్నాయని, పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలకు వెనకాడబోనని హెచ్చరించారు. అగ్నిమాపకశాఖపై హోం మంత్రి అనితకు గత కొంతకాలంగా వరుస ఫిర్యాదులు వస్తుండటంతో.. ఆమె సమీక్ష నిర్వహించారు. సిబ్బంది సంక్షేమ నిధులను ఓ ఉన్నతాధికారి దుర్వినియోగం చేసినట్లు– ఆరోపణలు వినిపిస్తున్నాయని, 15 నెలల వ్యవధిలో రూ.లక్షల్లో బిల్లులు డ్రా చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయని, దీనిపై ఏం సమాధానం చెబుతారని అధికారులను ఆమె నిలదీశారు. ఇంతకుముందే సమీక్ష నిర్వహించాలని భావించినా అధికారులు దాటవేస్తూ వచ్చారు. ఇవాళ సమీక్ష నిర్వహించిన హోం మంత్రి అధికారుల నిర్లక్ష్య వైఖరిపై అసహనం వ్యక్తం చేశారు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.